# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 02 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 208 | పేజీలు 11 | వెల : 6/-




# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి



- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా
- వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం
- పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి
- పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు
- జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ
- ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన
- యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం
- లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభు త్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశ పెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు.

వివరాలు 2లో..

## బడ్జెట్‌లో వివిధ శాఖలు..పథకాలకు కేటాయింపులు

- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు
- ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు
- కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు
- ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు
- సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు
- సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు
- గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు

# ఎమ్మెల్యేలు ఎవరూ సీఎంను కలవకండి



- అధికార పార్టీ ట్రాప్‌లో పడకండి
- పనులకోసం నియోజకవర్గాల్లోనే వినతి పత్రాలు ఇవ్వండి
- కాంగ్రెస్ కుమ్ములాటలతోనే పలచనవుతుంది
- పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలకు కెసిఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్,ఫిబ్రవరి1 : రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు కుంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశంచేశారు. అలాగే అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో అనుసరిం చాల్సిన కార్యాచరణపై సూచనలు చేశారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపామని ఈ సందర్భంగా కేసీఆర్ తెలిపారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని అన్నారు. బీఆర్ఎస్ రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై

మిగతా 2లో..

# ఇదే నాకు చివరి టర్మ్



- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను
- నేను, సిఎం రేవంత్ మిత్రులం..
- మీమిద్దరం కలిస్తే తప్పేంటి..!
- ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి1 : సీఎం రేవంత్, నేను ఇద్దరం కలిస్తే తప్పేంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో మల్లా రెడ్డి మాట్లాడుతూ.. మళ్ళీ పోటీ చేయనని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను.. రేవంత్ పాత మిత్రులమని, టీడీపీ వాళ్ళమని తెలిపారు. కీసర ఆలయం కార్యక్రమంకు పిలిచెందుకు సీఎం రేవంత్ ను కలుస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీ కలిస్తే తప్పు ఎందుకు ? ఆయన రాష్ట్రానికి సీఎం కదా ? అన్నారు. త్వరలో గోవాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అని ప్రకటించారు. ఇప్పటికే గోవాలో హెూటల్ కొన్నానని అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్లో అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం వాళ్లకు షాక్.. మేము రాకపోవడం మాకు షాక్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా మేడ్చల్ బీఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మల్లారెడ్డి.. ఇదే తనకు చివరి టర్మ్ . ప్రస్తుతం 71 ఏళ్ల వయసున్న మల్లారెడ్డి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు అండగా నిలిచిన కార్మికులకు కృతజ్ఞతలు తెలి పారు. తాను ఒకసారి ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కార్యకర్త లు, ప్రజల

## బియ్యం ధరలకు కళ్లెం వేస్తూ కేంద్రం

# కీలక నిర్ణయం

- 29 రూపాయలకే భారత్ రైస్ పేరిట కిలో బియ్యం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : బియ్యం ధరలకు కళ్లెం వేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇక, నేటి నుంచే మార్కె ట్ లోకి బియ్యం వస్తుంది.. వీటికి భారత్ రైస్ గా కేంద్రం నామకరణం చేసింది. ఈ భారత్ రైస్ ను కిలో కేవలం 29 రూపాయలకే విక్రయించాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. దీని వల్ల సామన్య, మధ్య తరగతి ప్రజలకు నాణ్యత కలిగిన బియ్యం తక్కువ ధరకే మార్కెట్ లో లభించేలా మోడీ సర్కార్ చర్యలు తీసుకుంటుంది. అయితే, నేటి నుంచి భారత్ రైస్ మార్కెట్ లోకి వస్తుంది. ఈ తరణంలో ఈ బియ్యాన్ని ఎక్కువ ధరకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్ కు తరలించేందుకు ట్రై చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ఇటీవల బియ్యం ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ ను అందుబాటులోకి తీసుకు వస్తుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-02-2024
2

## విద్యార్థులకు మార్గదర్శక శిక్షణ కార్యక్రమం




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో పథకంలో భాగంగా జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యం, మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని మోపాల్ కేజీబీవీ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడబ్ల్యూఓ ఎస్. కె. రసూల్ బి హాజరయ్యారు. అదేవిధంగా ఏ ఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సైకాలజిస్ట్ కే. సునీత హాజరై విద్యార్థినిలకు జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్య పరిస్థితుల గురించి వివిధ ఆక్టివిటీస్ ద్వారా వారి స్ట్రెస్ ఎలా కంట్రోల్ చేసుకోవాలి, పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలి అనే విషయాల గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సుప్రజ, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్స్ నందిని, జాకిర, స్వరూప, డిహెచ్ ఈ డబ్లు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, జనరల్ స్పెషలిస్ట్ కవిత, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప, కేజీబీవీ పాఠశాల టీచర్స్, విద్యార్థినిలు 120 మంది పాల్గొన్నారు.

## ఎడపల్లిలో మహిళ అదృశ్యం..



**టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రానికి గ్రామానికి చెందిన ఓమహిళ గత నెల 29నుండి కనబడడం లేదని ఎడపల్లి పోలీసులు తెలిపారు..వివరాలిలా ఉన్నాయి..ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన 65సంవత్సరాల వయసు గల చింతల భూమవ్వ అనే వృద్ధురాలు మానసిక స్థితి బాగా లేక గత నెల 29న ఇంటి నుండి బయటకు వెళ్లిందని,గురువారం వరకు ఇంటికి తిరిగి రాలేదు.బంధువుల ఇండ్లలో వెతికిన జాడ లేకపోవడంతో భూమవ్వ కొడుకు చింతల సాయిలు గురువారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మాజీ సీఎం ఠాగూర్‌కు భారతరత్న ప్రకటించడం పట్ల మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధుడు లోక్ నాయక్ పేద వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం, రైతుల హక్కుల కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి ఓబీసీ మోర్చా అర్బన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం గర్వంగా ఉందన్నారు. బీహార్ రాష్ట్రంలో చిన్న మారుమూల కర్పూరి గ్రామం లో కర్పూరి ఠాకూర్ 1924 జనవరి 24 తేదీన అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ మంగలి సమాజంలో జన్మించారని తన గ్రామంలో ఉపాధ్యాయుడిగా పిల్లలకు బోధించడం జరిగిందని, 1952లో శాసనసభలుగా ఎన్నిక కావడం, 1970 నుంచి 71 వరకు సోషలిస్టు పార్టీ నాయకుడిగా, తొలిసారిగా కాంగ్రెస్తేతర పార్టీ ముఖ్యమంత్రిగా చేపట్టడం జరిగిందని, రెండోసారి 1977 నుంచి 79 వరకు ముఖ్యమంత్రి బాధ్యత నిర్వహించి నిరంతరం ప్రజల కోసం శ్రమించిన గొప్ప మహనీయుడని స్వామి యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అర్బన్ కన్వీనర్ గిరిబాబు, బిజెపి నాయకులు రాగి నారాయణ యాదవ్, మోర్చా మండల అధ్యక్షులు మారుతి, నరేశ్, మోర్చా నాయకులు రాజ్ కుమార్, లక్ష్మణ్ గౌడ్, హనుమాన్లు, నాయి గంగాధర్, ఓంకార్, ఆనంద్, నాయి బ్రాహ్మణ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవచేయడం నా అదృష్టం

### సన్మానసభలో సర్పంచ్




**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

మాక్లూర్ గ్రామ ప్రజలు, విడిసి, గురువారం మాక్లూర్ గ్రామ సర్పంచ్ బోయినిపల్లి అశోక్ రావు, 5సం ల పదవికాలం ద్విజయంగా ముగియటముతో అయనకు సన్మానం సభ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసి, పూలమాలాలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భనుగా సర్పంచ్. బి అశోక్ రావు మాట్లాడుతూ, మాక్లూర్ గ్రామ సర్పంచుగా ప్రజల ఆశీర్వాదము చేత ఎన్నుకోబడి,గ్రామానికి, గ్రామప్రజలకు సేవచేయడం అదృష్టంగా బావిస్తున్నానని అన్నారు. వార్డు మెంబర్స్ విడిసి ప్రజల సహకారముతో 5 సంవత్సరాలు సర్పంచిగా కొనసాగానని అన్నారు. అలాగే విడిసి, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సర్పంచ్ అశోక్ రావు 5 సంవత్సరాలు గ్రామాన్ని, ప్రజలను స్వంత కుటుంబం లా చూసి, అందరితో చిన్నా పెద్ద అని చూడకుండా అందరిని కలుపుకొని పదవిలో కొన సాగారని అన్నారు.ఈయన కాలంలోనే డంపింగ్ యాడ్ నిర్మానము,గ్రామంలో సి సి రోడ్లు,మంచినీటి వసతులు, హరితహారం లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు.ప్రభుత్వమునుండి నిధుల మంజూరులో జాప్యం జరిగిన,తమ స్వంత నిధులతో పనులు పూర్తి చేశారని అన్నారు. కార్యక్రమములో ఉపసర్పంచ్ తో పాటు, వార్డు మెంబర్లు, విడిసి, మాజీ విడిసి అధ్యక్షులు, గ్రామపెద్దలు, ప్రజలు, పంచాయతి సిబ్బంది, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు

## అంగన్వాడి ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం చర్చించి న్యాయం చేస్తా

### ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువేయడం

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్ అన్నారు. అంగన్వాడి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామమైన శ్రీనగర్ లో ఏర్పాటు చేసిన అంగన్వాడి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి టీఎన్జీవోస్ పక్షాన అలుక కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అనంతరం అంగన్వాడి విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాత శిశు సంక్షేమ శాఖలో ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో ప్రజలకు చేరవేయటలో ప్రముఖ పాత్ర వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ప్రశంసించక తప్పదన్నారు. అంగన్వాడి ఉద్యోగుల రెగ్యులరైజ్ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్ని ప్రజలందరికీ గడపగడపకు చేరవేయుటకు ప్రభుత్వ ఉద్యోగులు అత్యున్నత సేవలు నిర్వహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందజేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విషయాని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సాలరీస్, గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ పేమెంట్స్ అన్ని సకాలంలో మంజూరు చేయాలని కోరారు. తదనంతరం జిల్లా అంగన్వాడీ ఉద్యోగుల సంఘం పక్షాన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,టిఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, ఎం.సతీష్,సలహాదారులు ఆకుల ప్రసాద్,గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి,టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగా కిషన్, జాఫర్ హుస్సేన్,జాకీర్ హుస్సేన్,సంజీవయ్య,ఉమా కిరణ్, సతీష్,అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు తార,కార్యదర్శి అనురాధ,అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పిచైర్మెన్



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.**

మాక్లూర్ మండల గంగరామంద గ్రామానికి చెందిన బారస సీనియర్ నాయకులు, గంగోని (గుషన్న) చిన రాజేశ్వర్ తల్లి, గంగోని గంగూబాయి ఇటీవల మృతి చెందారు.ఆయన కుటుంబాన్ని గురువారం జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావుపరామర్శించారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ తోపాటు. స్థానిక సర్పంచ్ అనుగు గంగాధర్, జెడ్పిటిసి గోపాల్ నగేష్,పెద్ద రాజేశ్వర్, రమణరావు, జను, రాజేందర్, పాండు, సాయిలు శంకర్, పాల్గొన్నారు.

## కెప్టెన్ కరుణాకర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కేకేసి జాతీయ కో ఆర్డినేటర్, ప్రచార కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం కరుణాకర్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని కెప్టెన్ కరుణాకర్ రెడ్డి నివాసంలో ఆయన పరామర్శించారు. తండ్రి మృతి పట్ల వివరాలు అడిగి తెలుకున్నారు.

## ఎడపల్లిలో కిరాణా షాప్‌లో చోరీ..

## 10వేల నగదు సామాన్లు చోరీ



**టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో ఓకిరాణా షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి పదివేల రూపాయల నగదు సామాను ఎత్తుకెళ్లిన ఘటన గురువారం చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్ అనే వ్యక్తి ఓ రేకుల షెడ్డులో కిరాణా దుకాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రేకుల షెడ్డు రేకులను కట్ చేసి షాపులో చోరీకి పాల్పడ్డారు. ఈఘటనలో పదివేల రూపాయల నగదు సిగరెట్ కాటన్ బీడీ కాటన్ లు దొంగిలించినట్లు బాధితుడు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## సర్పంచ్,పాలకవర్గం పదవి విరమణ మహొత్సవం

### గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటాం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

సర్పంచ్ పదవి లేకున్నా గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ సిర్ప మంజుల సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం అమ్దాపూర్ గ్రామంలో సర్పంచ్ పదవి విరమణ మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సిర్ప మంజులసుదర్శన్, ఉప సర్పంచ్ సంగోజీ రాధాకృష్ణ, పాలక వర్గ సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల కాలంలో గ్రామాభివృద్ధికి, గ్రామ ప్రజలకు విశిష్టమైన సేవలు అందించి అన్ని రకాలుగా సహాయపడ్డ గ్రామ పంచాయతీ సిబ్బందికి, గ్రామస్థాయి అధికారులకు సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, పాలక వర్గ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిర్ప మంజుల సుదర్శన్ మాట్లాడుతూ..ప్రజాసేవే పరమావధిగా అండగా ఉండి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉన్నానని ప్రజల సహకారంతో, పాలకవర్గం అండదండలతో, గ్రామాన్ని అభివృద్ధి దిశ లో ఉంచానని ప్రభుత్వ ఆదేశానుసారం పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం,అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, వైకుంట ధామం, మన ఊరు మన బడి ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు తన హయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు,సమావేశం అనంతరం గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఒలంపిక్ భవనంతో పాటు పేట సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తా

### 2024 పేట సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో చైర్మన్ ఈగ సంజీవరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో క్రీడారంగా అభివృద్ధి కోసం ఒలంపిక్ భవనంతో పాటు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం చైర్మన్,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి అన్నారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించబడిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్ లో గల ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సంఘ భవన నిర్మాణం కోసం త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనువైన చోట భవన నిర్మాణం చేపట్టేందుకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తానని తెలిపారు. అంతేకాకుండా సంఘ భవనం నిర్మాణానికి తనవంతుగా పూర్తి సహాయ సహకారాలను అందిస్తానన్నారు.దీనికోసం తనకు ఉన్న పలుకుబడితో ప్రజా ప్రతినిధులను, అధికారులను కలిసి త్వరలో భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సభాముఖంగా తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల అప్గ్రేడేషన్ కోసం,అదేవిధంగా సర్వీస్ లో ఉన్న బి పేడ్ పూర్తిచేసిన వారికి ఇన్సర్వీస్ లో ఎం పెడ్ ట్రైనింగ్ కోసం అవకాశం కల్పించేలా కృషి చేస్తామన్నారు. జిల్లా పేట సంఘం ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి త్వరలో రాష్ట్ర సంఘ బాధ్యులచే పరిష్కరిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆర్చరీ ఫెడరేషన్ లో ఈగ సంజీవరెడ్డికి చోటు దక్కడం పట్ల ఆయనను జిల్లా పెటా సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ జి. సురేందర్, కోశాధికారి మట్ట రాజేందర్, ఉపాధ్యక్షులు కే. సునీత జి. శ్రీలత, బి.శ్యామ్,వి. అనురాధ,మహమ్మద్ అజ్మత్ ఖాన్, జాయింట్ సెక్రటరీలు కే. నరేంద్ర చారి,ఈ. భూపతి, జి. మధుసూదన్, బి. కవిత, పి. ఆశాజ్యోతి, ఈ.సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జి. వెంకటేశ్వరరావు, సదమస్తుల రమణ, ప్రవీణ్ కుమార్, గాదారి సంజీవరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 02-02-2024


# ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణస్వీకారం



## ప్రమాణం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## హాజరైన శ్రీధర్ బాబు తదితర బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఫిబ్రవరి1 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. గత ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేశారు. అయితే కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్... గజ్వేల్‌లో విజ యం సాధించారు. అయితే తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీ ఆర్ ప్రమాణ స్వీకారం ఆలస్యమైంది. ఈరోజు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీ ఆర్ ప్రమాణం చేశారు. మధ్యాహ్నం 12 తర్వాత అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్.. ముందుగా అసెంబ్లీలోని ఎల్ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆపై స్పీకర్ ఛాంబర్‌కు చేరుకుని ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి రావా ల్సిందిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిర్వహించిన తొలి అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే తుంటి ఎముక ఫ్యాక్చర్ కారణంగా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. గతేడాది డిసెంబర్‌లో ఫాంహౌస్‌లోని బాత్రూమ్‌లో జారిపడిన కేసీఆర్‌కు తుంటి ఎముక విరిగింది. దీంతో ఆయనకు వైద్యులు తుంటి ఎముక శస్త్ర చికిత్స చేశారు. కొద్దిరోజుల పాటు చికిత్స అనంతరం కేసీఆర్ డిశ్చార్జ్ అయ్యారు. ఆ తరువాత ఇంటిలోనే మాజీ ముఖ్యమంత్రి విశ్రాంతి తీసుకున్నారు. తుంటి ఆపరేషన్ తర్వాత కేసీఆర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

## ఢిల్లీ కి బయలుదేరిన జిల్లా పిడిఎస్‌యూ బృందం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని ఈ నెల 3న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నా కి నిజామాబాద్ పి.డి.ఎస్.యూ జిల్లా బృందం గురువారం బయలు దేరారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రదాన జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ ఎన్ ఈ పి (2020) రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ( 2020) లో నేడు ఉన్న అకాడమీక్ స్ట్రక్చర్ మార్చి 5ం3ం3ం4 ని తీసుకొచ్చినరని, దీని ద్వారా విద్యార్థులకు ఐడియాలాజికల్ ఫ్రేమ్ వర్క్ దెబ్బతింటుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ విధానానికి అలవాటు పడలేక చదువులు మధ్యలో ఆపవేసే ప్రమాదం ఉందని,నాలుగు సంవత్సరాల డిగ్రీ లో డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని, ప్రైవేటు విదేశీ యూనివర్సిటీలు మన దేశ విద్య రంగాన్ని కబలిస్తున్నాయని, దుర్మార్గమైన న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకంగా పోరాడాలని, దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు మేధావులు టీచర్లు ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బయలుదేరినవారిలో పి.డి.ఎస్.యూ జిల్లా బృందం ప్రిన్స్, కార్తిక్, సంతోష్, రవీందర్, వంశీ, నిఖిల్, రామకృష్ణ, మనోజ్ పి వై ఎల్ నాయకులు నిశాంత్ వెళ్లారు.

## చెన్నైలో జరిగిన 16 విద్యార్థి సంఘాల ర్యాలీలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు





టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దక్షిణాది రాష్ట్రాలలో నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో చెన్నై పిలుపులో భాగంగా 16 విద్యార్థి సంఘాల విద్యార్థి ప్రతినిధులతో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం దక్షిణ రాష్ట్రాలలో బలవంతంగా రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థుల, విద్యావేత్తల సూచనలు లేకుండా నేరుగా పార్లమెంట్లో అమలు చేసి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. వీటితోపాటు ఈ నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా కార్పొరేట్ చేతుల్లో విద్యాని అప్పగించేందుకే తీసుకువచ్చారని అన్నారు. శాస్త్రీయ విద్యా విధానానికి ఇందులో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. వీటితోపాటు అయ్యర్ ఎడ్యుకేషన్ కు సంబంధించింది నాలుగు సంవత్సరాలు డిగ్రీ ప్రతిపాదన సరైంది కాదని అన్నారు. ఇలాంటి జాతీయ విద్యా విధానం విపత్తుగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా నూతన జాతీయ విద్యా విధానం ప్రైవేటీకరణ కు, కార్పొరేటికరణ కు వత్తాసు పలుకుతుందని అన్నారు. అదేవిధంగా పి హెచ్ డి స్కాలర్లకు వచ్చే స్కాలర్షిప్స్ లలో కోతలు విధిస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది గలాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం ప్రధాన లక్ష్యంగా దక్షిణ రాష్ట్రాల విద్యార్థి సంఘాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. విద్య రంగానికి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మహేష్, దీపిక నాయకులు వేణు, జవహర్, సందీప్, బాపు రావు, తెలంగాణా యూనివర్సిటీ నాయకులు శివ, సురేష్, పూజా, అభిషేక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జైతపూర్ లో పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీ లక్ష్మీరాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 11మంది వార్డు సభ్యులకు శాలువాలతో బొకేలతో ఆమె సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామంలో వార్డు సభ్యుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అలాగే మండల స్థాయి జిల్లా స్థాయి అవార్డులు సైతం అందుకోవడం జరిగిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని ఆమె అన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీనికి ప్రతి వార్డు సభ్యులు సహకరించారని అన్నారు.ముఖ్యంగా తమ గ్రామంలో ఆరుగురు మహిళలు వార్డు సభ్యులుగా ఉండడం తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని అన్నారు. గ్రామ వార్డు సభ్యుల సహకారంతో మండల స్థాయి అవార్డులే కాకుండా జిల్లా స్థాయి అవార్డులు సైతం దక్కించుకోవడం జరిగిందని ఈ క్రెడిట్ అంతా వార్డు సభ్యులది, గ్రామ ప్రజలదేనన్నారు. గ్రామంలో చేపట్టిన ప్రతి పని నాణ్యతతో చేపట్టడంతో ప్రజల్లో మంచి స్పందన లభించిందని,ఈఐదు సంవత్సరాల పదవీకాలం కాలంలో తాము గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పంచాయతీ పాలక వర్గానికి సహకరించిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, గ్రామపంచాయతీ సిబ్బందికి, వెటర్నరీ సిబ్బందికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ కిష్టపురం నర్సింలు, వార్డు సభ్యులు నవీన్, మౌనిక, కౌసర్ బేగం,రాములు, లక్ష్మీ, శ్రీను,లక్ష్మీ ప్రసన్న, వరలక్ష్మి, లావణ్య, సెక్రెటరీ నాగేష్,అంగన్వాడీ టీచర్ వకులదేవి,కారోబార్, రహేమాన్, నాయకులు రాంగోపాల్ రెడ్డి, యువకులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

వ్యాయామ ఉపాధ్యాయుడు గొట్టిపాటి వెంకటేశ్వరరావును నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులను వారి ఆసక్తికి తగినట్లుగా సరికొత్త ఆవిష్కరణలతో ఈ కంప్యూటర్ యుగంలో తన మేధో శక్తిని ఉపయోగించి ఆన్లైన్ ద్వారా క్విజ్ పోటీలను నిర్వహించేందుకు ఆ విధానాన్ని రూపకల్పన చేసిన సందర్భంగా ఆయనకు ఉన్న మేధో శక్తిని ప్రశంసించారు. రెంజల్ మండలంలోని తాడ్బిలోలి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు ఇటీవల పాఠశాల విద్యార్థుల కోసం రెండు విడుతలుగా క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరచడంలో ఆయన కృషికి తగిన ఫలితం లభించింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆయనను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెటా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీ.విద్యాసాగర్ రెడ్డి, బి. మల్లేష్ గౌడ్,సురేందర్,రాజేందర్,సునీత,శ్రీలత,ఆశాజ్యోతి,కవిత,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళ మెడలో నుంచి బంగారం చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రద్దీగా ఉన్న బస్సులో ఎక్కిన ఓ మహిళ మెడలోనుంచి 23 గ్రాముల బంగారు గుండ్ల గొలుసు చోరీకి గురైన ఘటన ఎడపల్లి మండల కేంద్రం శివారులో గురువారం జరిగింది.నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలంలోని రాంపూర్ కు చెందిన పోసాని అనే మహిళ గురువారం మధ్యాహ్నం రుద్రూర్ మండల కేంద్రంలోని తమ బంధువుల ఇంట్లో జరిగే ఫంక్షన్ వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది.బోధన్ నుండి నిజామాబాద్ వెళ్తున్న జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో బోధన్ లో ఎక్కగా రద్దీ అధికంగా ఉండటంతో జాగ్రత్త వహించింది.ఎడపల్లి శివారుకు రాగానే టికెట్ తీసుకొనే క్రమంలో ఆధార్ కార్డు కోసం చూస్తుండగా మెడలో బంగారు గుండ్ల గొలుసు లేకపోవడంతో కండక్టర్ కు చెప్పగా ఎడపల్లి పోలీస్ స్టేషన్ ముందు బస్సును ఆపి తనిఖీ నిర్వహించారు.తనిఖీలో బంగారం లభించక పోవడంతో బాధితురాలు తన బంధువులకు సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న వారు బాధితురాలిచేత బోధన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.చోరీలో లక్ష 40వేల విలువగల 2తులాల3 గ్రాముల బంగారు గుండ్ల గొలుసు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసారని బాధితురాలు రోదిస్తూ తెలిపింది.

## డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలి

### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న డీఎస్సీ నియామకం కంటే ముందు టెట్ రాత పరీక్ష నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పాధ్యాయుల సంఘం, పిడిఎస్‌యు విద్యార్థి సంఘంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బి. వెంకటేశంకు, పాఠశాల విద్య కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిజామాబాద్ డైట్ కళాశాల అధ్యక్షులు జే. తరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నియామకం చేపట్టకంటే ముందు మొదటగా టెట్ పరీక్ష నిర్వహణ చేపట్టాలని కోరారు. దానివలన చాలామంది నిరుద్యోగులకు డీఎస్సీ రాసుకునే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని తెలిపారు. టెట్ పరీక్ష నిర్వహిస్తే, ఎవరైతే ఇప్పుడు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డైట్ కళాశాల ప్రధాన కార్యదర్శి ఏ. అరవింద్, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర ఛాత్రోపాధ్యాయుల సంఘం సహాయ కార్యదర్శి సాయి తేజ, జేశన్, ప్రశాంత్, సద్విక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం



### విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పరీక్షల దృష్ట్యా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని డీఈఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాద్యాయుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఫిబ్రవరి నెలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం ప్రభుత్వం ఏడు పరీక్ష పత్రాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 6 నుండి 9వ తరగతి వరకు ఉన్నతి ప్రోగ్రామ్ కు బదులుగా ప్రభుత్వం లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 10వ తరగతి లక్ష్య ప్రోగ్రాంకు బదులుగా ఎస్.ఎస్.సి.ప్రిపరేషన్ తీసుకువచ్చిందని తెలిపారు. డ్రాప్ ఔట్ విద్యార్థులు లేకుండా ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు జీసీడీవో వనిత, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీధర్, సీఎంఓ శ్రీనివాస్, జీవన్, బోధన్, వర్ని, ఎడపల్లి మండల విద్యాధికారులు నాగనాథ్, శాంతకుమారి, రామారావు, డివిజన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-02-2024


# గౌడ కులస్తులంతా ఏకం కావాలి



### ఈనెల 4న జిల్లా గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశం

### భారీ ఎత్తున గౌడ కులస్తులు తరలి రావాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్

కామారెడ్డి జిల్లాలోని మండల గ్రామాలలో గల పార్టీలకు అతీతంగా మనమంతా ఏకం కావాలని గౌడ కులస్తులు పిలుపునిచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.మన వృత్తి కత్తి మీద సాము లాంటిదని ఎప్పుడు ఏలాంటి ఆపద వస్తుందో తెలియదని,అలాంటి సమయంలో మన మందరం ఆ సమస్యలను పరి ష్కరించు కునే దిశగా పోరాడేందుకు ఐక్యంగా ఉందా మన్నారు.ఈనెల 4న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్లో గల ఎల్లమ్మ కళ్యాణ మండపంలో గౌడ కులస్తుల జిల్లా స్థాయి సర్వ సభ్య సమావేశం ఉంటుందని, ఈ సమా వేశానికి జిల్లాలోని ప్రతి గౌడ బిడ్డ హాజరుకావాలని.ఈ సమావేశంలో పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలా అర్జున్ గౌడ్, బొంబోతుల లింగా గౌడ్, పల్లె రమేష్ గౌడ్,రంగోల మురళి గౌడ్,దశ గౌడ్, రవీందర్ గౌడ్,గున్నల రామా గౌడ్,ఉగ్రవాయి నర్స గౌడ్, బండారి సాయిరాం గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్,బొంబోతుల కుమార్ గౌడ్, గరిగే నర్సాగౌడ్, చిన్న మల్లారెడ్డి రాజా గౌడ్, సిహెచ్, రామ గౌడ్ గాంధారి,ఈశ్వర్ గౌడ్, ధర్మగోని కిషన్ గౌడ్,సత్యం గౌడ్, బాలా గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పేరున అవార్డుల ప్రకటన గర్వాంగా ఉంది

- కాదేపురం గంగన్న.....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ ప్రభుత్వం చలన చిత్ర కళాకారులకు అందించే నంది అవార్డు పేరును గద్దర్ అవార్డుగా ప్రకటన చేయడం చాలా గర్వాంగా ఉన్నదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రజల కోసమే తన ఆట, పాటను కొనసాగించి, చివరికి తాను చనిపోయినా కూడా ప్రజల హృదయాలలో చిరకాలంగా నిలిచిన మహోన్నత వ్యక్తి గద్దరన్న అని, అలాంటి వ్యక్తికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో గౌరవం అందించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములను తెలియజేశారు.

## సర్పంచులకు సన్మానం



టైమ్స్ అఫ్ వార్త. మెండోరా

మెండోరా మండల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సర్పంచులకు ప్రభుత్వ అధికారులు ఎంపీపీ సుకన్య శ్రీనివాస్ మరో సంతోష్ డిసిసిబి డైరెక్టర్ నాగంపేట శేఖర్ రెడ్డి జడ్పిటిసి గంగాధర్ సహకార సంఘాల చైర్మన్ తదితరులు పాల్గొని సర్పంచులకు ఘనంగా సన్మానించారు

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ ఎంపీడీవో నారాయణరెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో ఈనెల 7, 8, తేదీలలో జరిగే సదరం క్యాంప్లను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ ఎంపీడీవో నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. దివ్యాంగుల నిర్ధారణ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 7 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు.ఈనెల 3న మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవా లని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని బాన్సువాడ మండలంలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పేదప్రజల ఆర్యోగం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ఇస్లాంపుర కాలనీలో షబ్బీర్ అలీ ఫౌండేషన్, సహాయత ట్రస్ట్ ఇండో యుఎస్ ఆస్పత్రి సౌజన్యంతో అమెరికా ప్రసిద్ధ హైదరాబాద్ చెందిన 30 మంది వైద్య బృందంతో నిరుపేదలకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంతో పాటు పలు గ్రామలలోని నిరుపేద ప్రజలు వివిధ రకాల వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు, కంటి లెన్స్, చిన్నపిల్లలకు సంబంధించి అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. 1500 వందల మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేశామని వివరించారు.దీనితో పాటు అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసారు.శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని హైదరాబాద్ తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి అన్ని వసతులు కల్పిస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, అమెరికాకు చెందిన డాక్టర్.మంజూరుగౌరి, అనీస్ ఒద్దీన్, ఇఫ్తాఖరుద్దీన్, వలి మొహమ్మద్, డాక్టర్ సీమ, డాక్టర్ రఫియా మతిన్, డాక్టర్ ఆశ, డాక్టర్ ముస్కాన్, డాక్టర్ సుమయ్య, డాక్టర్ అమరిన్, డాక్టర్ అమృత, సయ్యద్ జాఫర్, షహబాజ్, డాక్టర్ ఫరీదా, డాక్టర్ మొహమ్మద్ ఆర్షద్, డాక్టర్ సభియా, డాక్టర్ గఫూర్, డాక్టర్ ఉబెద్, చంద్రకాంత్ రెడ్డి, లింగారెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, పాక రవి ప్రసాద్, మక్సుద్, సందీప్, సాజిత్, నయీం, సయ్యద్ ఏజాజ్, షేరు, అతీక్, అశ్రార్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సధాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ మండల అధ్యక్షులు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, గాంధారి మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి పరమేశ్వర్, కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెలభాగయ్య, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు కవీన్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, గ్రామ అధ్యక్షులు చిందమ్ రాజయ్య, భూపెల్లి గణేష్ పాల్గొన్నారు

## బోర్లమ్ స్పెషల్ ఆఫీసర్ గా నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల విద్యా శాఖాధికారి నాగేశ్వరరావు బోర్లమ్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పార్టీలకు అతీతంగా సహకరించాలని,గ్రామాభివృద్ధే ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేసేవిదంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు,రైతు సమన్వయ సమితి డైరెక్టర్ దేవేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మన్నే విట్టల్,గ్రామ కార్యదర్శి సాయి కుమార్,జనార్ధన్ రెడ్డి,హైమద్,మంజూర్,గోపన్ పల్లి సాయిలు,ఇంద్రసేన రెడ్డి,గంగారం, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట

రాజంపేట పరిధిలో పోలీసులు తనిఖీ నిర్వహించగా తేదీ 01.02.2024 రాజంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపినందుకు ఒకరికి కామారెడ్డి జిల్లా రెండవ తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్, నిందితునికి రెండు రోజుల జైలు శిక్ష, 200 రూపాయల జరిమాన విధించారు. జిల్లా, మండల ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాజంపేట్ ఎస్సై సంపత్ తెలియజేశారు

## బారాస అధినేత కెసిఆర్ ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొన్న

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యునిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన బారాస పార్టీ అధినేత కేసీఆర్ .శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో కేసీఆర్ తో ప్రమాణం చేయించిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బారాస పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటుగా హాజరైన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో బారాస ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీకి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి





రాష్ట్ర ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సలహా దారులుగా ఎన్నికైన సందర్భంగా మొదటి సారిగా నియోజక వర్గానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బస్వాపూర్ నుండి 500 కారులతో భారీ ర్యాలీగ కామారెడ్డి పట్టణానికి వచ్చారు.నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు.బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి ఒకటి ఒకటిగా బయటపడుతున్నాయి. ఒక ప్రభుత్వ అధికారి 500 కోట్లు లూటీ చేశాడంటే రాష్ట్రాన్ని ఎంత దోచుకున్నారనేది ఇట్టే అర్థమవుతుందన్నారు. అవినీతి చేసిన వారిని ఒక్కొక్కరిగా వెలికి తీసి జైలుకు పంపుతామన్నారు.

## 28 / 4 నిజం సాగర్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్‌ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తొండ గ్రామ శివారులో గల 28/4 నిజం సాగర్ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ పనితీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకు లు, రైతులతో కలిసి గురువారం పరిశీలించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ పడిపోయి ఉంది. పూడిక తీయించి, ఆయకట్టు కింది రైతులకు మీరు అదే విధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు, నాయకులకు ఫోన్లో విషయాన్ని తెలియజేసి, అయినంత తొందరగా పనులు పూర్తి చేయించి, ఆయకట్టు రైతులకు నీరు అందే విధంగా చూడాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

## కోనాపూర్, సోమేశ్వర్‌లలో పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్, కోనాపూర్ గ్రామాలలో గురువారం పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్లపాటు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారి సేవలను కొని యాడారు.పదవి ఉన్నా లేకున్నా,వారి సేవలు ప్రజలకు అందించాలని,ప్రజలకు అందు బాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరారు.అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు వెంకటరమణరావు దేశ్ ముఖ్,పద్మ మొగులయ్యలు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృత జ్ఞతలు, ధన్య వాదాలు అన్నారు.ప్రజల ఆదర అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరు కుంటు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు,నాయకులు,ప్రజలు,పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-02-2024


# అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించ వలసినదిగా రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కోరారు. ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం తొలిసారిగా కామారెడ్డి పట్టణానికి వచ్చిన షబ్బీర్ అలీ ని జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతమంది అధికారుల అవినీతి కారణంగా ఆ శాఖకే గాక వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారులపై ఎంతో నమ్మకముందని ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పేద ప్రజలకు జవాబు దారీతనంగా ఉంటూ పారదర్శకంగా పనిచేయాలని కోరారు. తాను మంత్రిగా పనిచేసిన కాలంలో గ్యాస్, పవర్ ప్లాంట్, బొగ్గు, విద్యుత్ కు తదితర వాటికి సంబంధించి దేశంలో ఉన్న పెద్ద పెద్ద పరిశ్రమలతో వ్యవహారాలు నిర్వహించానని, ఇంతవరకు నాపై ఎటువంటి మచ్చలేదన్నారు. ఇది ముఖ్యమంత్రి నియోజక వర్గంగా భావించి జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుటలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండిటిని ఇప్పటికే అమలు చేస్తున్నామని, మిగతా గ్యారంటీలను కూడా అమలు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరే విధంగా అధికారులు పనిచేయాలని కోరారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజారామ్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించుటలో శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, జిల్లా అధికారులు, దయానంద్, సతీష్ యాదవ్, మురళి, శ్రీనివాస్, లాలు నాయక్, వరదా రెడ్డి, సింహ రావు, సురేందర్ కుమార్, భాగ్యలక్ష్మి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం సూపర్వైజర్ సాయమ్మకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మహిళా కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు, ఆసియా,పద్మ, భాగ్యలక్ష్మి, స్వాతి, లక్ష్మి, స్రవంతి, బుజ్జి భాయ్ ,లావణ్య, పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో జిపి పాలకవర్గ సభ్యులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గురువారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పుల్లెన్ బాబురావు ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఎంతగానో కృషి చేశారని పలువురు కొనియాడారు.పదవీకాలం ముగియడంతో వారు అందించిన సేవలకు అభినందనలు తెలిపారు.అనంతరం సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారిని ప్రతిభ పటేల్ ను అభినందించిన ..మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.



బిచ్కుంద మండలం పెద్దతక్కపల్లి గ్రామానికి చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి ప్రతిభ పటేల్ ను తెలంగాణ ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆమెను గురువారం తన నివాసంలో కేమ్ రాజ్ కల్లాలి సర్పంచ్ రమేష్ దేశాయ్ తో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి క్రీడల్లో ప్రతిభ కనబరచడం చాలా అరుదని ప్రతిభ పటేల్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎంతో చక్కటి ప్రతిభను కనబరిచిందని ఆయన కొనియాడారు ప్రతిభ పటేల్ కు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఇప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తనకు నేరుగా కలవచ్చని ఆమెకు హామీ ఇచ్చారు ఆమెతోపాటు కేంరాజ్ కల్లాలి సర్పంచ్ రమేష్ దేశాయ్ లు ఉన్నారు.

## పోచారం గ్రామ పంచాయతీ విడ్కోలు సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

గ్రామ పంచాయతీ పాలక మండలి వార్డు సభ్యులను ఘనంగా సన్మానం చేసారు.సర్పంచ్ విజిత శ్రీవాస్ రెడ్డికి,ఉపసర్పంచ్ రవీందర్,వార్డు సభ్యులు కుర్మ నాగమణి,నందు,మేకల మణెమ్మ, కలాలి స్వప్న,బెస్త గంగారం,పుప్పాల రాములు,కర్రోళ్ల శ్యామల జిపి కార్యదర్శి తిరుపతి,జిపి సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయ బృందం,అంగన్వాడీ టీచర్స్,ఫీల్డ్ అసిస్టెంట్,సిఎలు పాల్గొన్నారు.

## పదవీ కాలం పూర్తి చెందిన సర్పంచ్ లకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట



మండలంలోని రైతు వేదిక భవనంలో సర్పంచ్ లకు ఐదు సంవత్సరముల పదవీకాలం పూర్తి చేసుకున్నందున గురువారం సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ విట్టల్ రెడ్డి గతంలో జరగని విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జడ్పిటిసి హన్మాండ్లు మాట్లాడుతూ సర్పంచులు అందరూ గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు.అలాగే అధ్యక్షులు మండల పరిషత్తు రాజంపేట ప్రతి సర్పంచ్ వారి పదవి కాలంలో వారు ప్రభుత్వ నుంచి సక్రమంగా వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు.ఈ కార ్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండారం సర్పంచ్,వివిధ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## దాస్‌జి సిఐని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

బిచ్కుంద సీఐ గా బాధ్యత స్వీకరించిన జి నరేష్ ని బిచ్కుంద కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, సాయిని అశోక్, పోతుల అనిల్, సీమా గంగారాం, మహమ్మద్ అబ్బు, చింటూ రాథోడ్, బాలకృష్ణ, మహమ్మద్ గౌస్, తదితర కాంగ్రెస్ నాయకులు

## మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో రెండో మహా జనసభ సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సహకారంతో స్వయం కృషి మ్యాక్స్ సొసైటీ రెండవ మహాజన సభ సమావేశం ఐ ఎం ఎ హాల్ లో గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు.హెచ్ఐవితో జీవిస్తున్నవారు కామారెడ్డి జిల్లాలో దాదాపు 1152 మంది సభ్యులు సంఘంలో సభ్యులు ఉన్నారు. వారు ప్రతి నెల పొదుపులు జమచేయటం వారి సంఘం పేరు పై బ్యాంకు లో జమచేయటం జరుగుతుందన్నారు. వర్డ్ సంస్థ సహకారంతో స్వయం కృషి మ్యాక్స్ సొసైటీనీ చట్ట బద్దంగా రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. వీరి యొక్క ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ, వైద్య ఎదుగుదలకు ఆర్థికంగా బలపడితే సాధ్యమని, ఈ సంఘంలో సభ్యులు ప్రతి నెల పొదుపులు జమచేయటం జరుగుతున్నదని అన్నారు. భవిష్యత్తులో అందులో నుండి ఋణాలు తీసుకుని చిన్నగా వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే సంఘం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి , జిల్లా సహకార సహాయ రిజిస్ట్రార్ కవిత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ శ్రీపతి, లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్.లింబాద్రి , సేవాసంఘం పి.డి. సతీశ్, వర్డ్ సంస్థ పి.యం. లెస్లీ, ట్రైనింగ్ కో.ఆర్డినేటర్ ధర్మేంద్ర, మానిటరింగ్ కో ఆర్డినేటర్ లు రాణి, రాజు, రమేష్, మ్యాక్స్ ఇంచార్జి రాజకళ, సీ.సీ లు స్వయం కృషి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడే సరస్వతి దీక్ష స్వాముల సామూహిక మహా మండల పూజ మహెూత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సరస్వతి దీక్ష స్వాముల 34వ సామూహిక మహా మండల పూజ మహెూత్సవం చేపడుతున్నట్లు ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శారద దేవి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ మంగళగిరి చేర్యాల నరసింహమూర్తి గురుస్వామి విచ్చేసి ఆధ్యాత్మిక ప్రసంగం చేసి భక్తులకు మార్గదర్శకం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్,మాజీ మంత్రి,అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కాశి సంతోష్ శర్మ అర్చకులు విజయ్ పంతుల మంత్రో చరణాల నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు.ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్విరామంగా కొన సాగుతాయని ఆయన పేర్కొన్నారు.మధ్యాహ్నం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.రాత్రి ప్రత్యేకంగా నిర్వహించే సరస్వతి మాత మహా మండల పూజ శాశ్వత పంచామృత అభిషేక దాతగా నాగుల్గామ భారతి సాయిబాబా గుప్తా, మండల పూజ శాశ్వత మండప పుష్ప అలంకర ణ దాతగా ధనగారి అర్చన శేఖర్ రెడ్డిలు నిలిచారని ఆయన పేర్కొన్నారు.బాన్సువాడ పట్టణం లోని భక్తులు,అమ్మ స్వాములు,హిందూ బంధువులు,అన్ని దీక్ష ల గురు స్వాములు, స్వాములు, అందరూ సకుటుంబ సమేతంగా సకాలంలో విచ్చేసి శ్రీ సరస్వతి దీక్ష స్వాముల సామూహిక 34వ మహా మండల పడిపూజను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాలలో గ్రామాలలో ప్రత్యేకంగా పర్యటించి నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం 8 గంటల నుండి పది గంటల వరకు తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి పునర్నిర్మాణంలో భాగంగా రైతు నగర్ గ్రామ కమిటీ ఎన్నిక,11:30 నుండి 12 గంటల వరకు అన్నారం గ్రామ కమిటీ,మధ్యాహ్నం 12 గంటల 30 నిమి షాల నుండి ఒంటిగంట వరకు చించోలి గ్రామ కమిటీ,మధ్యాహ్నం ఒంటి గంట ముప్పై నిమి షాల నుండి రెండు గంటల వరకు కిష్టాపూర్ గ్రామ కమిటీ ఎన్నికల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## దశ దిన కర్మలో చెరువులో పడి ఒకరు మృతి



టైమ్స్ అఫ్ వార్త తుప్రాన్ మెదక్

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో అపశృతి చోటు చేసుకుంది. దినకర్మ భాగంలో చెరువులో స్నానం చేసేందుకు వెళ్లి బాలేష్ ( 34) నీట మునిగి మృతి చెందాడు. మృతి చెందిన పిట్ల వెంక టయ్య దశదిన కర్మను హల్దీ వాగులో నిర్వహిస్తున్నారు. బంధువు లందరూ నర్సింల చెరువులో స్నానం చేస్తుండగా చెరులోకి దిగి నీట మునిగి మృతి చెందాడు. తూప్రాన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నసురుల్లాబాద్ గ్రామ సర్పంచ్ సాయిలుకు ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసూర్లబాద్ మండల కేంద్రం గ్రామ సర్పంచ్ అరిగా సాయిలు పదవీకాలం ముగియడంతో నసురుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు పటేల్ గురువారం ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామానికి, ప్రజలకు, చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినాల లింగం, మండల మైనార్టీ అధ్యక్షుడు యూసుఫ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## గంటలోపే ముగిసిన బడ్జెట్ ప్రసంగం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన చివరి బడ్జెట్ ప్రసంగాన్ని కేవలం గంటలోపే ముగించారు.మోదీ ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను గురువారం లోక్ సభలో ప్రవే శపెట్టారు. 58నిమిషాలపాటు బడ్జెట్ ప్రసంగం కొనసాగించారు. ఇంతవరకూ ఆమె ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లతో పోల్చుకుంటే అత్యంత తక్కువ సమయంలో బ్జడెట్ ప్రసంగం ముగించడం ఇదే ప్రథమం.నిర్మలా సీతారామన్ గత ప్రసంగాలను పరిశీలిస్తే, 2019 లో 137 నిమిషాల పాటు ఆమె బడ్జెట్ ప్రసంగం సాగించారు.

## ఏడుపాయల డ్యామ్ లో వ్యక్తి గల్లంతు

టైమ్స్ ఆఫ్ వార్త పాపన్నపేట మెదక్



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాల డ్యామ్ వద్ద స్నానం చేసేందుకు వెళ్లి మెదక్ మండలం రాజుపల్లి గ్రామానికి చెందిన పల్లె శ్రీకాంత్ డ్యామ్ లో పడి గల్లంతయ్యాడు. ఏడుపాయల వన దుర్గ మాత దర్శనానికి వెళ్లి స్నానం చేసేందుకు డ్యామ్ లోకి వెళ్లగా ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. చుట్టుపక్కల వారి సమాచారం మేరకు ఫైర్ సర్వీస్ సిబ్బంది, గాలింపు గాలింపు చర్యలు చేపట్టారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# నా గెలుపులో సిపిఐ పొత్తు ప్రశంసనీయం




### మున్ముందు కూడా సిపిఐ తమ పొత్తు కొనసాగుతుంది

### - ఇంద్రవెల్లిలో మరో రెండు గ్యారెంటీలు కృతజ్ఞత సభలో మంత్రి పొంగులేటి

టైమ్స్ అఫ్ వార్త,- ఖమ్మం

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తో పొత్తు ఒక శాసన సభ ఎన్నికలకు మాత్రమే పరిమితం కాదని మున్ముందు కూడా తమ పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ అనుబంధం పార్లమెంటు ఎన్నికలే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర ఎన్నికల్లో కొనసాగుతుందన్నారు. గురువారం గడచిన శాసన సభ ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేసిన సిపిఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపేందుకు సిపిఐ జిల్లా కార్యాలయంకు పొంగులేటి వెళ్లారు. పేరు పేరున ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నిరంకుశ పాలనను అంతం చేసేందుకు సిపిఐ త్యాగ పూరిత వైఖరి అవలంభించిందన్నారు. ఒక సీటుకే పరిమితమై విశాల దృక్పథంతో ఆలోచన చేసిందని పొంగులేటి తెలిపారు. ప్రతి నియోజక వర్గంలోను నిబద్దతతో సిపిఐ కార్యకర్తలు పని చేశారని తనకు రికార్డు స్థాయి మెజార్టీని అందించేందుకు విశ్రామించకుండా సిపిఐ కార్యకర్తలు పని చేశారని పొంగులేటి తెలిపారు. అవగాహనతో అన్ని ఎన్నికల్లో పనిచేసి మిత్ర బంధాన్ని కొనసాగిస్తామని అదే సమయంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే దిశగా పయనిస్తామన్నారు. పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్ధి కూనంనేని సాంబశివరావు మంచి మెజార్టీతో గెలవడం శుభసూచికమన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. ఇంద్రవెల్లిలో శుక్రవారం జరిగే సభలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేస్తామని పొంగులేటి సూచన ప్రాయంగా తెలిపారు. నా పరిధిలో ప్రతి సిపిఐ కార్యకర్తకు తప్పక సాయం చేస్తానని కొన్ని సందర్భాలలో మేలు చేయలేకపోయినా ఎట్టి పరిస్థితుల్లోనూ కీడు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు. సిపిఐ కార్యకర్తలు చూపిన ఆత్మీయతను నిలబెట్టుకుంటానన్నారు. మంత్రి పొంగులేటిని సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల చేరిన విద్యార్థులకు నాగులవంచ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు అందజేసినారు. స్టడీ మెటీరియల్ను మండల ఈ ఓ ఆర్ డి మల్లెల రవీంద్ర ప్రసాద్ తన సొంత ఖర్చులతో ఈ మెటీరియల్ను పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబురావు, పాఠశాల ఉపాధ్యాయులు అఫ్జల్ జాని, సుంకర స్వాతి, సిఆర్పి పద్మజా తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి హెచ్ వన్ యుయన్ సభ్యత్వం



టైమ్స్ ఆఫ్ వార్త మధిర

ఐ ఎన్ టి యు సి హెచ్ వన్ యుయన్ ఖమ్మం జిల్లా విభాగం మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్,స్లీపర్, మరియు సెక్యూరిటీ, 15 మంది సిబ్బంది జిల్లా ప్రెసిడెంట్ వేమిశెట్టి కృష్ణారావు కృష్ణారావు, ట్రెజరర్ సందీప్, వైస్ ప్రెసిడెంట్ శివ, ఆధ్వర్య ఐ ఎన్ టి యు సి హెచ్ వన్ యూనియన్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.వీరందరికీ యూనియన్ కార్యవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పేషెంట్ కేర్ సూపర్వైజర్ రాజు,మదన్ ,ప్రేమ్ రాజశేఖర్, లక్ష్మణ్, శ్రావణి,వేణి. విశ్రాంతమ్మ పాల్గొన్నార.

## బాబు సాహెబ్ కు ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఆఫీస్ సబార్డినేట్ బాబు సాహెబ్ రిటైర్మెంట్ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బాబు సాయి చేసినటువంటి సేవలను బాబు సాహెబ్ చేసినటువంటి సేవలను వారు కొనియాడారు . బాబు సాహెబ్ ను శాలవాలు మరియు పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించబడిన సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆదరించబడ్డాయి. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారపోగు కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు నారపోగు యాకోబు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఎండి రాయిముద్దీన్ ,వివిధ సంఘాల బాధ్యులు కంచుమర్తి పుల్లయ్య, తోటకూరి శ్రీనివాసరావు ,ఎస్ కే కరీముల్లా, ధర్మరాజు ,రాజయ్య, రిటైర్డ్ ఎంఈఓ హుస్సేన్, హనుమంతరావు ,గ్రామ పెద్దలు బైన బాబురావు ,మేరా సాహెబ్, ఆవల నాగమల్లేశ్వరరావు, ఆవల బాబు ,త్రివేణి గురు స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,సుచేత ,ఉపాధ్యాయులు రఫీ అహ్మద్ , ఉదారపు నాగేశ్వరరావు,ఉషాదేవి, అబ్దుల్ ఖాదర్, శ్రీనివాసరావు , సి ఆర్ పి పద్మజా తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కు వీడ్కోలు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో గురువారం పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు పంచాయతీ పాలకవర్గం ముగిసిన సందర్భంగా సర్పంచ్ గోవిందరావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు . సర్పంచ్ మాట్లాడుతూ ఏకగ్రీవ పంచాయతీగా ఎన్నుకుంటే పార్టీలకతీతంగా గ్రామం లో అభివృద్ధి పనులు చేసామని ఇంతకాలం తమకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటిసి నారాపోగు హేమ,నాయకులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు సింగారపు సత్యనారాయణ,దొబ్బల విజయ గ్రామ పెద్దలు కొల్లి శ్రీనివాసరావు, దొబ్బల వెంగళరావు, అబ్బూరి మహేష్ ,దొబ్బల అంజయ్య,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి సర్పంచ్ ఘన సన్మానం చేసిన గ్రామస్తులు, వార్డు సభ్యులు

### తుంగతుర్తి పట్టణంలోని గ్రామ సర్పంచ్ సంకినేని , స్వరూప రవీందర్రావు సన్మాన కార్యక్రమం



టైమ్స్ఆఫ్ వార్త - సూర్యపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి పట్టణ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సర్పంచ్ గా సంకినేని వెంకటేశ్వర్లు, సంకినేని కృష్ణారావు మొదలుకొని, ఎమ్మెల్యేగా, తదనంతరం గ్రామ సర్పంచ్గా సంకినేని స్వరూప రవీందర్రావు లు పాలన చేసి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో మంచినీటి, బడి, గుడి, రోడ్లు చివరికి, కరోనాకాలంలో కూడా మేమున్నామని ముందుకు వచ్చి రెండు నెలలపాటు ఉచితముగా ప్రతి ఇంటికి కూరగాయలు పంపిణీ చేసిన ఘనత సంకినేని బ్రదర్స్ కే దక్కిందని పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు లను వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంకినేని స్వరూపా రవీందర్ రావులు మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాల కాలంలో గ్రామ ప్రజల అభివృద్ధి దృష్ట్యా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నేడు సుమారు 5000 మంది విద్యార్థులు విద్యాబోధన నేర్చుకోవడం జరుగుతుంది అన్నారు. రామన్న రోజులో గ్రామంలో ఒక్క రూపాయికి ఒక క్యాన్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రతి ఒక్కరికి మంచినీటి సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామనికి కావలసిన అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరికి భాగస్వామినై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా కత్తుల నరేష్, రమేష్, రఫిక్, నాగరాజు, ప్రశాంత్ ఉప సర్పంచ్ వెంకన్న విశ్రాంతి ఉద్యోగులు ఓరుగంటి సత్యనారాయణ ,కాసం మల్లయ్య మిట్ట, గడుపుల పురుషోత్తం జాన్ సార్, పోలవరపు సంతోష

## నాలుగు గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్గా ఈఓఆర్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ, పాతర్లపాడు, రేపల్లెవాడ ,రైల్వే కాలనీలకు మండల ఈఓఆర్డి మల్లెల రవీంద్ర ప్రసాద్ నియమితులైనారు.

# డెటా సురక్షితం కోసం కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లికేషన్పై శిక్షణ

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




కొలాబ్ ఫైల్స్ ఎన్ఐసి వెబ్ ఆప్లికేషన్ పై అవగాహన పెంపొందించుకొవడం ద్వారా పని సులభతరం అవడమే కాకుండా డెటా సురక్షితంగా ఉంటుందని దీన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాడడం వల్ల కార్యాలయాల్లో పని వేగవంతంగా పూర్తవుతుందని అడిషనల్ స్టేట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి ర్యానిల్ జాన్, సీనియర్ టెక్నికల్ డ్కెరెక్టర్ రాకేష్లు అన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల సిబ్బందికి కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ టెక్నికల్ డ్కెరెక్టర్ కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లికేషన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లికేషన్ లో పరిచయ్, జన్పరిచయ్ రెండు యూసర్లు పొందుపర్చడం జరిగిందన్నారు. పరిచయ్ యూసర్ సింగిల్ సైన్ అన్ ద్వారా ఈ మెయిల్ ఐడితో ప్రభుత్వ శాఖల ఫైల్స్ వినియోగంకు సులభతరంగా ఉండటమే కాకుండా ఫైల్స్, ఫోల్డర్స్ మెయిల్స్ చేసే అవకాశం ఉంటుందని, గోప్యంగా ఉంటాయని ఎలాంటి సైబర్ హ్యాకింగ్ జరగకుండా సురక్షితంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం జారీచేసిన డిజిటల్ ఐడెంటిటీతో పాటు సహకార డాక్యుమెంటేషన్ వంటి ఆఫీస్ ఈ ఫైలింగ్ ఫైల్స్ విధానంలో ఎక్కువగా ఉపయోగకరంగా ఉ ఒటుందన్నారు. జనపరిచయ్ ఆప్లీకేషన్ ప్రయివేటు యూసర్ వన్ స్టాప్ ప్రమాణీకరణ సొల్యూషన్, వినియోగదారు వివరాలు, ఫైల్స్, ఫోల్డర్స్ సృష్టించి, నిర్వహించుకోవచ్చని, పరిశ్రమల అనుకూల ఫార్మెట్లకు ఉపయోగకరంగా ఉ ఒటుందని వారు తెలిపారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ అప్లీకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్ఐసి ఐటి మేనేజర్ విజయ్ప్రకాష్, జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి రాంప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిణి అరుణ, ఎన్ఐసి సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యాన్ని మాత్రమే చేయాలి


### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ అఫ్ వార్త -ఖమ్మం




గ్రామీణ వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర రెవెన్యూ , సమాచార , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు . గురువారం ఖమ్మం పట్టణంలోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ పోస్టర్ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన ఖమ్మం పట్టణంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభలో పాల్గొనేందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ , దుంపల రవికుమార్ , గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, చింతకాని మండల అధ్యక్షులు సుంకర కొండలరావు , రూరల్ మండల అధ్యక్షుడు పిడియాల భాస్కర్, నాయకులు మిడిదొడ్డి వెంకటేశ్వర్లు,పోతురాజు తిరుపతి , ఎం వెంకటేశ్వర్లు , ఉపేందర్ ,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులను ఘనంగా సన్మానం చేసిన జెడ్పి చైర్ పర్సన్ గుజదీపిక యుగంధర్ రావు



**టైమ్స్ ఆఫ్ వార్త న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2**
తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గానుగమండ గ్రామ సర్పంచులను పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా ఈరోజు జెడ్పి చైర్ పర్సన్ గుజదీపిక యుగంధర్ రావు తూర్పు గూడెం గ్రామంలో సర్పంచులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలంతా వారిని ఘనంగా సన్మానం చేశారు.వారితోపాటు వార్డు సభ్యులను కూడా ఘనంగా సన్మానం చేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించి అధిక నిధులను గ్రామాలకు తెచ్చిన ఘనత సర్పంచులకు దక్కింది అన్నారు. గ్రామ పంచాయతీ అధ్వర్యంలోగ్రామసర్పంచి గుజ్జ.పూలమ్మ,గానుగబండ సర్పంచి రామచంద్రారెడ్డి ఉప సర్పంచి గుండగాని మహేందర్,వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పాలక వర్గ సభ్యులని సన్మానించిన లిజిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి గుజ్జ దీపిక యుగేంధర్ రావు లిఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ్ సింగ్,రాములు టిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5న వంద పడకల ఆసుపత్రికి భూమి పూజ

### తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి**
తుంగతుర్తి మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వంద పడకల ఆసుపత్రికి ఈనెల 5వ తేదీన భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆసుపత్రికి 45 కోట్ల పైగా నిధులకు విడుదల అయ్యా యని అన్నారు.ఈ భూమి పూజ కోసం ఏర్పాట్లన్నీ పూర్త య్యాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ పాల్గొంటారన్నారు.

## నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్ది భార్గవ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:**



ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ ఎన్నికయ్యారు. మంగళవారం గాంధారి ఖిల్లాలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని మండలాల చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు లవుడం రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు గంజి రాజన్న, తట్ల భీంరావు, కొమ్ముల బాపు, పల్లా చంద్రయ్య, జిల్లా నాయకులు పాలమాకుల భీమ్ సేన్, గుండం రాజేష్, నవనందుల రాంచందర్, మర్నేని రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ ఏర్పాటు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:**



పట్టణ, సమీప గ్రామాల విద్యార్థుల, యువకుల సౌకర్యార్థం పట్టణంలో డిజిటల్ లైబ్రరీ, స్టడీ హాల్, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధామల్ల జీవన్, ఎంబటి మోహన్ లు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తూ, నిరుద్యోగుల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో భారీగా ఉద్యోగాల ప్రకటనలు వస్తాయనే నమ్మకంతో స్థానిక యువత ఉన్నారని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులకు, నిరుద్యోలకు సరైన స్టడీ సర్కిల్ లేక స్థానిక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని వివరించారు. స్థానికంగా పట్టణంలో ఉన్న సిఐఎస్ఎఫ్ బ్యారెక్ ను తాత్కాలిక స్టడీ సర్కిల్ గా ఏర్పాటు చేస్తూ, తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి, విద్యుత్, త్రాగునీరు, కుర్చీలు లాంటి తాత్కాలిక వసతులు కల్పించాలని కోరారు. రానున్న రోజుల్లో పట్టణంలో శాశ్వతంగా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే వివేక వెంకటస్వామి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సరైన స్టడీ సర్కిల్, డిజిటల్ లైబ్రరీ అందుబాటులో తీసుకువస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు లింగంపల్లి శ్రీధర్, వెంకటేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఆరు గ్యారెంటీలు అమలు

# మార్చి లోపు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయండి

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే 6 గ్యారంటీలు అమలు చేస్తారని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంద్రవెల్లిలో నిర్వహించు బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని, చెన్నూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, ఇంద్రవెల్లి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు నియోజకవర్గం నుండి సుమారు పదివేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రానున్న రోజుల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో కొత్త గనులు ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సింగరేణిలో ఇప్పటికే 80శాతం కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులు స్థానికులకే ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని గుర్తు చేశారు. కాళేశ్వరంలో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జార□ండ్ ముఖ్యమంత్రిని బుధవారం ఈడీ అరెస్ట్ చేసిందని, జార□ండ్ లో జరిగిన చిన్న కుంభకోణాలకే అక్కడి ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం జరిగిందని, దేశంలోనే కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణమని, దీనిపై కేంద్రం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథలో సైతం 40 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, నాసిరకం పైపులు వాడటంతో అంతటా లీకేజీలు వస్తూ, నీరు వృధాగా పోతుందని ఆరోపించారు. చెన్నూరు నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, ఈజిఎస్ నిధులతో వీటిని నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్చి లోపు మందమర్రి, చెన్నూరు పట్టణాలలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభించి, యువతకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, ఎండి ఇసాక్, జావేద్, పాషా, గుడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
మండల పరిధిలోని సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులని అబ్బోర పరిచాయి. పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ ఎస్ కే బాబు సాహెబ్ పదవి విరమణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసినారు . కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారపోగు కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు నారపోగు యాకోబు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఎండి రాయిముద్దీన్ ,వివిధ సంఘాల బాధ్యులు కంచుమర్తి పుల్లయ్య, తోటకూరి శ్రీనివాసరావు ,ఎస్ కే కరీముల్లా, ధర్మరాజు ,రాజయ్య, రిటైర్డ్ ఎంఈఓ హుస్సేన్, హనుమంతరావు ,గ్రామ పెద్దలు బైన బాబురావు ,మేరా సాహెబ్, ఆవల నాగమల్లేశ్వరరావు, ఆవల బాబు ,త్రివేణి గురు స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సుచేత ,ఉపాధ్యాయులు రఫీ అహ్మద్ , ఉదారపు నాగేశ్వరరావు,ఉషాదేవి, అబ్దుల్ ఖాదర్, శ్రీనివాసరావు , సి ఆర్ పి పద్మజా తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్ష



**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**
పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు బాధ్యతాయుతంగా కృషిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ,మండల విద్యాధికారులు,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు,ఉపాధ్యా యులతో పదవ తరగతి పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీ పిస్తున్న దృష్టా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతలు నిర్వహణతో పాటు ఏ ఏ పాఠ్యాంశంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయ సబ్జెక్టుల ఉపా ధ్యాయులతో ప్రత్యేక శిక్షణనిచ్చే విధంగా చూడా లన్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొల గించాలని వారితో ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టులో అర్థం కాని విషయాన్ని గమనించి వారి సందే హాలను నివృత్తి చేసి ప్రోత్స హించాలన్నారు.నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు,ప్రాధానోపాధ్యాయులు చూపాలన్నారు.

## టీడీపీ కృషి మరువ లేనిది

### కాంగ్రెస్ గెలుపు కోసం నిద్ర పోకుండా పని చేశారు

### మంత్రి పొంగులేటి



**టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం**
ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన టిడిపి శ్రేణులకు పొంగులేటి కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా కృతజ్ఞత భావంతో టిడిపి కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి గురువారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జరిగిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టిడిపి కార్యాలయానికి విచ్చేసి కృతజ్ఞతా సభా సమావేశంలో పాల్గొనటం జరిగింది, ఈ కార్యక్రమంలో ముందుగా కార్యాలయంలోని అన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి కార్యాలయానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు,

## లారీ దూసుకెళ్లి విద్యార్థినికి తీవ్ర గాయాలు

**మేడ్చల్ మల్కాజిగిరి,ఫిబ్రవరి1 :** హైదరాబాద్ శివారు పోచారం ఐటీ కారిడార్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యంనంపేట రోడ్డుపై అతివే గంగా వెళుతున్న లారీ హర్షిత అనే విద్యార్థి(20 ) కాళ్లపై నుంచి దూసుకెళ్లింది. యువతి ఎగ్జా మ్ రాసి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన విద్యా ర్థిని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## సింఎంఓఏఐ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఇటీవల జరిగిన కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) ఎన్నికల్లో సింగరేణి ఏరియా నుండి గెలుపొందిన ఏరియా నూతన కార్యవర్గాన్ని గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం,ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ మనోహర్ ఘనంగా సన్మానించి,వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంఘం (సిఎంఓఏఐ) ఏరియా నూతన అధ్యక్షుడు రమేష్ (కేకే ఓసిపి), ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు (ఆర్కేపి ఓసిపి మేనేజర్), ఏరియా కార్యదర్శి పైడీశ్వర్ (ఏరియా స్టోర్స్ ఎస్ఈ), జాయింట్ కార్యదర్శులు నాగవర్ధన్ (డిప్యూటీ అండర్ మేనేజర్), నరేష్ (ఈ అండ్ ఎం డివైఎస్ఈ) రవి (ఐటీ ప్రోగ్రామర్), కోశాధికారి సంధ్యారాణి (ఎఫ్ అండ్ ఏ),జాయింట్ కోశాధికారి సంతోష్ (సీనియర్ అండర్ మేనేజర్)లు గెలుపొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఇడి డిజిఎం రాజన్న,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## వర్సటైల్ విద్యార్థుల క్షేత్ర స్థాయి సందర్శన



**. టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిది**
మహబూబాబాద్ లోని వర్సటైల్ పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని పర్వతగిరి గ్రామాన్ని సందర్శించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులు రైతులను అడిగి వరి నాటు వేసే విధానం, దున్నడం, విత్తనాలు చల్లడం, బురద పొలాన్ని ఎలా చదును చేయాలో తెలుసుకున్నారు. వ్యవసాయాల్లోని లాభనష్టాలను, వ్యవసాయ పైరు పై వేసే ఎరువులను ఎలా వేయాలో తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు పాటశాల ఉపాద్యాయులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-02-24)fFFF_times of varha main (13-2).qxd 2/2/2024 2:29 AM Page 8



# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

**యూనియన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి**

**ఫోటో భవన్లో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం**







టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సంక్షేమానికి కృషి చేస్తానని పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి తెలిపారు. రెండోసారి అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటస్వామి బుధవారం పట్టణంలోని ఫోటో భవనంలో ఘనంగా ప్రమాణస్వీకారం మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై, వెంకటస్వామినికి నియామక పత్రానికి అందజేస్తూ, అభినందనలు తెలుపుతూ, ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి శ్రీపతి రవి, శ్రీరాంపూర్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, నాయకులు అగ్గు సాగర్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలి

**సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల, కర్షకుల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న నిర్వహించు సమ్మెలో సింగరేణి కార్మికులందరు పెద్ద ఎత్తున పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు పిలుపునిచ్చారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికుల, రైతుల డిమాండ్లపై రైతు సంఘాలతో పాటు సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలు కలిసి దేశ వ్యాప్త సమ్మెకు పిలిపునివ్వడం జరిగిందన్నారు. సింగరేణిలో సైతం కార్మికుల సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ, కొత్త గనుల కేటాయింపులు తదితర డిమాండ్లను సైతం నోటీసుల పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణిలోని అన్ని యూనియన్లు కలిసికట్టుగా సమ్మెను విజయవంతం చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కాసిపేట 1గని ఫిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, కాసిపేట 2గని ఫిట్ కార్యదర్శి బుద్దే సురేష్, నాయకులు నాగవెల్లి శ్రీధర్, చైతన్య రెడ్డి, కల్వల శ్రీనివాస్, లింగాల రమేష్, దనిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు గ్రామపంచాయతీ సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అబ్దుల్లాపూర్ మెట్టు మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు కో ఆప్షన్ సభ్యుల ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో అబ్దుల్లాపూర్మెట్ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్ అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి గ్రామ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ చెరుకు కావ్య శివశంకర్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు కోఆప్షన్ సభ్యులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# ఆగని 'ఇసుక' రవాణాపై 'ఉక్కు పాదం' మోపండీ..!

**"టక్కరి" వ్యక్తులపై టాస్క్ ఫోర్స్ పాత్ర కీలకంగా ఉండాలి..**

**సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి.జానకిరామ్ రెడ్డిని అభినందించిన.. పోలీస్ కమిషన్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్**




టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి.జానకిరామ్ రెడ్డి గురువారం రోజున మర్యాద పూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్, అభినందించి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు.మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి టాస్క్ ఫోర్స్ కీలకంగా పాత్ర పోషించాలని సూచించారు.

# నూతన గ్రామపంచాయతీ ఎదుట "సింహతలాటం"తో కూడిన జండా గద్దె ఆవిష్కరణ

**పాము జగదాంబ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 వేల, రూపాయల ఆర్థిక చేయూత...**

**ఆవిష్కరించిన ట్రస్ట్ చైర్మన్, సర్పంచ్.. పాము నాగేశ్వరి శ్రీకాంత్..**




టైమ్స్ అఫ్ వార్త ః- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ముందు పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం కోసం అత్యంత అద్భుతంగా జండా గద్దెను, అదేవిధంగా ఈ జెండా గద్దె పైన సువర్ణ శోభితమైన అశోక చక్రంలోని నాలుగు సింహాలతో కూడిన సింహతలాటము ను పాము జగదాంబ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 50, వేల రూపాయల సొంత ఖర్చుతో నిర్మించడం జరిగింది,ఇట్టి జెండా గద్దెను గ్రామ సర్పంచ్ మరియు పాము జగదాంబ స్మారక ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పాము నాగేశ్వరి-శ్రీకాంత్,వార్డు సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మరియు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పాము నాగేశ్వరి శ్రీకాంత్, మాట్లాడుచూ... మా, కాల పరిమితిలో అత్యంత సుందరంగా,అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం కొంత బాధ కలిగించే విషయమైనప్పటికీ, మా పదవీకాలంలో నిర్మించబడడం సంతోషాన్ని కలిగించే విషయమని తెలుపుతూ, పదేళ్లు మాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ ఆన్లైన్ సేవలు ప్రారంభం

**ఢిల్లీ నుంచి ప్రారంభించిన బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్) లో ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ కోసం ఆన్లైన్ సర్వీస్ (సి-సిఏఆర్ఇఎస్ పోర్టల్) ను బుధవారం కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఢిల్లీ నుండి ప్రారంభించారని, బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు బుధవారం ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, బొగ్గు కంపెనీల సీఎండి లు, సిఎంపిఎఫ్ఓ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారని తెలిపారు. సిఎంపిఎఫ్ఓ లో ఇది చిరస్మరణీయమైన, చారిత్రాత్మకమైన రోజు అని, ప్రస్తుతం బొగ్గు గని కార్మికులు తమ ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ల గురించి ఆన్లైన్లో తమ సమాచారాన్ని పొందగలరన్నారు. సిఎంపిఎఫ్ఓ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా కృషి ఫలితంగా, సిఎంపిఎఫ్ఓ పారదర్శకంగా,క్లెయిమ్స్ త్వరిత పరిష్కారం, మెరుగైన రికార్డుల నిర్వహణ కోసం ఇది ముఖ్యమైన ప్రయత్నమని తెలిపారు. సిఎంపిఎఫ్ఓ భవిష్యత్తులో తన సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉందని, బిఎంఎస్ కృషి ఫలితంగా ఆన్లైన్, మెరుగైన సేవలు కార్మికులకు అందుతున్నాయన్నారు.

# నిరాశజనకంగా మోడీ బడ్జెట్

**విపక్షాల విమర్శల తూటాలు**

**ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణంపై రాహుల్ విమర్శలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారి 'మిత్ర కాల్'బడ్జెట్లో ఉద్యోగాలను సృష్టించే ఆలోచన లేదని, అలాగే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించడానికి కేంద్రానికి ఎలాంటి రోడ్మ్యాప్ లేదని అన్నారు. మరోవైపు దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ కేంద్ర బడ్జెట్ ప్రయత్నించడం లేదని కేరళ సీఎం పినరయి విజయన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మధ్యంతర బడ్జెట్పై డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. మెరుగైన భవిష్యత్తుకు సంబంధించి ఎలాంటి వాగ్దానాలు కనిపించడం లేదని చెప్పారు. వచ్చే పూర్తి బ్జడెట్ కోసం తాము ఎదురుచూస్తున్నామని, అయితే దానిని భారత్ కూటమి సమర్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి పొన్నంపై దుష్ప్రచారం మానుకోవాలి

**బిసి నాయకుడు మంత్రి అయితే సహించలేక దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ యస్ నాయకులు**

**కల్మషం లేని మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ప్రచారం తగదు..**

**హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ యాదవ్..**



టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ యాదవ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...ఒక బీసీ నాయకుడు మంత్రి అయ్యాడని సహించలేక సోషల్ మీడియాలో దిగజారుడు అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.అసత్య ప్రచారాలు వెంటనే మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులని హెచ్చరించారు. ఒక కార్యక్రమంలో కార్యకర్తలతో దురుసుగా ప్రవర్తించారని పొన్నం ప్రభాకర్ పైన ఆయన వ్యక్తిత్వంపైన అసత్య ప్రచారాలకు తెరలేపారు. మీ దొరలాగా కాళ్ళు మొక్కిచ్చుకొనే వ్యక్తిత్వం పొన్నం అన్నది కాదని, ఒక బీసీ బిడ్డ బడుగు బలహీన వర్గాల నుండీ శాసనసభ్యునిగా ఎన్నికై, రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీ రవాణ శాఖ మంత్రిగా నియమితులై నిత్యం ప్రజల్లో వుంటూ, ప్రజా సేవలో ముందుంటు నమ్మిన కార్యకర్తలకు అండగా నిలుస్తూ కార్యకర్తలతో ప్రేమగా ఉండే మంత్రి పైన ఇలాంటి పిచ్చి ప్రచారాలు మానుకోవాలి. అభిమానం తో స్టేజ్ పైకి కార్యకర్తలను వారితో ఉన్న చనువుతో సరదాగా వ్యవహరించిన పొన్నంపైన ఇలాంటి ట్రోలింగ్స్ మానుకోవాలని దోరల బానిసలాకు తెలియజేస్తు ఇట్లాంటి అసత్య ప్రచారాలు మానుకోకుంటే రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు ఓట్ల రూపంలో తగిన విధంగా బుద్ధి చెప్తారని తెలియచేశారు.

# ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది

**మీ వెంటా ఉంటా మీ అడుగులో అడుగై నడుస్తా...**

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ బాగ అంబిర కాలనీలో పర్యటించి స్థానికంగా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు,ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,నల్ల సంజీవ రెడ్డి,రఘునందన్ రెడ్డి,వీరేందర్ గౌడ్,కున సత్యం గౌడ్,వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి,విద్యా కల్పన ఏకాంత్ గౌడ్,శాంతినగర్ అధ్యక్షుడు మురళి,సీనియర్ నాయకులు గుండడి యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి, వెంక, స్వామి సాగర్, మూకయ్య, రాఘవులు, షేక్ హయత్, పరశురాములు, రమేష్, యాకయ్, యూసుఫ్, మహిళలు లక్ష్మి,ప్రావీణా, శ్రావణి, స్వప్న, అశోక్, శ్యాం, దుర్గాప్రసాద్, విష్ణు, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (02-02-24)fFFF_times of varha main (13-2).qxd 2/2/2024 2:29 AM Page 9



## విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

దిల్ సుఖ్ నగర్ స్వర్ణకార సంఘం 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామదాసు రవి చారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దిల్ సుఖ్ నగర్ స్వర్ణకార సంఘం కమిటీ ఏకతాటి పైకి వచ్చి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తన చేతుల మీదుగా చేయించడం సంతోషంగా ఉందన్నారు. దిల్సుఖ్నగర్ స్వర్ణకార సంఘానికి ఒక మంచి గుర్తింపు ఉందని, సంఘం అధ్యక్షులు శ్రీ రామదాసు రవి చారి ఆధ్వర్యంలో స్వర్ణకార సంఘం మరింత ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తుడిమెళ్ళ లవ కుమార్, కోశాధికారి రాగి పణి. వెంకటరమణ, ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి,సహాయ కార్యదర్శి కొల్లేటి శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు శ్రీ గోవర్ధన చారి, పోదారి నరసింహ చారి, వల్లబోజు కృష్ణమాచారి, నారాయణదాసు ప్రవీణ్, తట్టుకునూరి రవి చారి,తిరుపతి చారి, ఇడుకుడ సచ్చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేస్తూ అంబేద్కర్ అందరివాడని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అన్ని అణగారిన కులస్తుల వారిని కమిటీలో చేర్చుకొని ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమం చేస్తున్న సంఘాన్ని అభినందిస్తున్నానని ముఖ్య సలహాదరు నల్ల విల్సన్ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం అధ్యక్షుడు ఆదిమూల రాముతో కలిసి అయనఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ సంఘం సమిష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు. మన హక్కుల కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు. రాబోవు రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గీడిమెట్ల. రమేష్, అధ్యక్షుడు సుంకే రమణ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు దీప్తి, కోఆర్డినేటర్ మేడి అశోక్ కుమార్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, సోషల్ మీడియా కార్యదర్శి గజానంద్ శేఖర్ బాబు, వై లక్ష్మణ్, పి.రవికాంత్, ఏ. నాగరాజ్, పి నవీన్ కుమార్, ఎస్ సర్వోజ, సాయి భారతి, తదితర క్రియాశీలక, సాధారణ సభ్యులు పాల్గొన్నారు.

### అల్ట్రా కాంక్రీట్ కంపెనీ లారీ డ్రైవర్ ఆలీకి న్యాయం చేసిన

## బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పటాన్ చెరువు పరిధిలోని కొల్లాపూర్ ఏరియా లో "అల్ట్రా క్రంకిట్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో ఆలీ అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను కాంక్రీట్ లారీపై డ్రైవర్ గా పని చేయడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల లారీ డ్రైవర్, మహమ్మద్ అలీ డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... అల్ట్రా క్రాంకిట్ కంపెనీ కంపెనీ ఓనర్ నవంబర్ నెల జీతం ఇవ్వకుండా అలీ ని ఇబ్బంది పెట్టారు.....వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో, తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ అలీ కి కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన అల్ట్రా క్రంకిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దగ్గరికి వెళ్లి ఆలీకి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి డ్రైవర్ అలీ కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ అలీ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### బాలానగర్ కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సూచనతో ఇటీవల నిర్వహించిన బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు,కాలనీలో తమ దృష్టికి వచ్చిన సమస్యలపై రాత పూర్వకంగా ఇవాళ ఇంచార్జ్ బండి రమేష్ కు బాలానగర్ పార్టీ ఆఫీసులో అందజేయడం జరిగింది. దీనిపై బండి రమేష్ స్పందిస్తూ, సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి,తిరుపతయ్య,పుట్టపక రాము,రాము తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ పాలన

### హంగు, ఆర్బాటాలకే పరిమితమైన గత ప్రభుత్వం

### రాష్ట్ర మంత్రి సీతక్క

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభను జయప్రదం చేయండి

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

ప్రజల ఆకాంక్షలు, ఆశలు, ఆశయాలను నెరవేర్చడానికి చిత్తశుద్ధి, అంకిత భావంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మహిళ,శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్ శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క)తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ,ఓట్ల కోసం, అధికారం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ తరహాలో కుటిల రాజకీయం చేయమన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హంగు, ఆర్భాటాలకు దేశ రాజకీయాలు అంటూ హంగామాకు పరిమితమయ్యాడని ఆరోపించారు.ప్రగతిభవన్ ,సెక్రటేరియట్ లాంటి సౌదాలు నిర్మించి, ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశాడని విమర్శించారు.రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో ,తండాల్లో ,ఆదివాసి ప్రాంతాలోని ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకునే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని, వారిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. నిరుద్యోగ సమస్యలు నిర్మూలిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో తెలపాలని సవాల్ చేశారు. ప్రొఫెసర్ కోదండరాం లాంటి ఉద్యమకారునికి,విద్యావేత్తకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఎందుకు అక్కసు వెల్లకక్కుతున్నారని,తెలంగాణ ఉద్యమ సమయంలో సాగరహారంలో లక్షలాది మందిని ఏకతాటిపై తీసుకువచ్చి, ఆంధ్ర పాలకుల గుండెల్లో దడ పుట్టించింది కోదండరాం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ త్యాగదనులను వాడుకొని వదిలిపెట్టే తత్వం బిఆర్ఎస్ కు ఉందని ఘాటుగా విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ 5వ తారీఖు జీతాలు వారి ఖాతాలో జమ అవుతున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రశ్నించే తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కడంతో పాటు ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పేరును శాశ్వతంగా రూపుమాపడానికి కేసీఆర్ టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి చేతులు కాల్చుకున్నాడని, తెలంగాణ పేరును కనుమరుగు చేయాలని కుట్ర పన్నిన కేసీఆర్ కు శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండు పంటలకు సాగునీరు అందించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు.కడెం ప్రాజెక్ట్ ఆధునికరణ పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో నీటి వనరులను సద్వినియోగం చేసుకొని,రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎక్కువగా రక్తహీనత వ్యాధితో బాధపడుతున్నట్టు తమ పరిశీలనలో వెల్లడైందని, ఇకమీదట అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సంకల్పించినట్లు తెలిపారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

ఇంద్రవెల్లిలో శుక్రవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ కోరారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా నాగోబా దేవతను దర్శించుకున్న అనంతరం ఇంద్రవెల్లి లోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించి,అనంతరం స్మృతి వనంకు అంకురార్పణ చేస్తారన్నారు. మంచిర్యాల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లేలా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కు మంచి సెంటిమెంట్ గా మారింది,గతంలో ఇంద్రవెల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల శంఖారావం పూరించారని గుర్తు చేశారు.మరల శుక్రవారం నిర్వహించూ సభతో పార్లమెంట్ ఎన్నికలకు శ్రీకారం చుట్టనున్నట్లు రావు తెలిపారు.అదేవిధంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ,జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తొలి సభ మంచిర్యాల లోనే జరిగినట్లు గుర్తుచేశారు. మంచిర్యాల నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు సామూహిక భీమా పథకం వర్తింపజేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు భీమా సంస్థలతో సంప్రదింపులు జరిపామని, ఆసంస్థ కార్యాలయాలు మంచిర్యాలకు తరలి రావడం జరుగుతుందని,ఫిబ్రవరి 10 తర్వాత భీమా పథకం ప్రక్రియ ఆరంభమవుతుందని,ఆటో డ్రైవర్లు ఒక్కొక్కరికి 15లక్షల భీమా, ప్రయాణీకులకు రెండు లక్షల భీమా వర్తింపు ఉంటుందని వివరించారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.బి.నగర్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యల మీద రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ను గురువారం ఆయన కార్యాలయంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి పలు అంశాలపై ప్రస్తావిస్తూ ముఖ్యంగా 118 జీ.ఓ.మీద ప్రొసీడింగ్ ఆర్డర్స్ సబ్ రిజిస్ట్రార్ మరియు ఏం.ఆర్.ఓ.వద్ద మిగిలిపోవడం జరిగిందని వాటిని అందరికి పంపిణీ చేయాలని కోరారు.అలాగే రోషన్ దౌల కాలనీ విషయం కూడా చాలా రోజులుగా పెండింగులో పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.అలాగే హయత్ నగర్ సర్వే నెంబర్ 255 అసైన్మెంట్ ల్యాండ్ విషయం కూడా చర్చకు రావడం జరిగింది.అలాగే మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 93/1 నందు ప్రభుత్వ భూమి దాదాపు రెండు ఎకరాల 20 గుంటలు ఉంటే ప్రస్తుతానికి 20 గుంటలు మాత్రమే చూపిస్తుంది అని తెలిపారు.కావున దానిమీద పూర్తి స్థాయి విచారణ జరిపించి రీసర్వే చేయాలని కోరారు.అలాగే సాహెబ్ నగర్ గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంకు సంబంధించి రెండు ఆకుపెన్సి రైట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దేవాలయంకు 1997లో ఒక ఓఆర్సీ ఇవ్వడం జరిగింది.మరియు దేవాలయం పూజరికి 2005లో మరో ఓఆర్సీ ఇవ్వడం జరిగింది.కావున ఇందులో పూజరికి ఇచ్చిన ఓఆర్సీ కరెక్ట కదా అని విచారణ జరిపించాలని కోరారు.అలాగే గ్రీన్ పార్క్ కాలనీ ఎఫ్.టీ.ఎల్.విషయం గూర్చి చర్చకు రావడం జరిగింది.కావున శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. నందనవనం జెఎన్ఎన్ఆర్ఏం ఇండ్ల గురించి చర్చించారు.వారికి గతంలో డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని ప్రభుత్వనికి నివేదిక ఇవ్వడం జరిగింది.దానిలో బాగంగా కలెక్టర్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి అడిగిన సమస్యల మీద సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పనుల మీద చర్చించినారు.వెంటనే వారు కోరిన ప్రతి అంశం మీద త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం,కందుకూరు ఆర్డీవోలు ఆనంతా రెడ్డి,సూరజ్ కుమార్,హయత్ నగర్,సరూర్ నగర్ ఏం.ఆర్.ఓ.లు సునీత రెడ్డి,కృష్ణ పలువురు ఆర్.ఐ.లు,పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం : కోలన్ హనుమంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ అన్నారు, గురువారం బాచుపల్లి లోని వారి కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆకుల వీరస్వామి, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, సీనియర్ జర్నలిస్ట్ కుల్ల విజయకుమార్, మల్లంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది శామీర్పేట్ ప్రకాష్, పండిత్ రావు కలిసి వచ్చి నాకు ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె వెంకటేశ్వర్ రావు జెఎన్టియూ రిజిస్టార్గా నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జెఎన్టియూయూనివర్సిటీలో డాక్టర్ యం. మంజూరు హుసేన్ పదవి విరమణ తరువాత యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, డాక్టర్ కె వెంకటేశ్వరరావు ను యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్టార్ గా నిన్న నియామకం చేశారు. డాక్టర్ కె .వెంకటేశ్వర్ రావు నేడు ఉదయం తన పదవి బాధ్యత లును ఇంచార్జ్ రిజిస్టార్గా రిజిస్టార్ ఛాంబర్ లో స్వీకరించడం జరిగింది. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి, డాక్టర్ కె .వెంకటేశ్వర్ రావు ను అభినందనలు తెలియచేస్తూ శుభాకాంక్షలు అందించారు. భాద్యత లు చేపట్టిన డాక్టర్ కె .వెంకటేశ్వ్రరావు ను యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీ సర్ డాక్టర్ ప్రసన్న అభినందనలు తెలియచేస్తూ వివిధ డిపార్ట్మెంట్ ల్లో పని చేస్తున్న ప్రొఫెసర్స్ ను, నాన్ టీచింగ్ స్టాఫ్ ను యూనివర్సిటీలో పని చేస్తున్న పలువురు ఉన్నత అధికారుల ను వారి డిపార్ట్మెంట్ వారిగా పరిచయం చేశారు క్యాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ కె విజయకుమార్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జీవీ నర్సింహా రెడ్డి ఇంచార్జ్ రిజిస్టార్ డాక్టర్ కె.వెంకటేశ్వ్రరావు ను పుష్ప గుచ్చాని ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసారు. వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి వెంకటేశ్వర రావు ు అభినందనలు తెలియ చేస్తూ శుభాకాంక్షలు అందించారు. పలువురు ఆయా డిపార్ట్మెంట్ ల వారు ఇంచార్జ్ రిజిస్టార్ కు శుభాకాంక్షలు తెలియ చేశారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

### సంఘం సమిష్టిగా ముందుకు వెళ్లాలి,మన హక్కుల కోసం పోరాడాలి : అధ్యక్షుడు రాము

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేస్తూ అంబేద్కర్ అందరివాడని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అణగారిన కులస్తుల వారిని కమిటీలో చేర్చుకొని ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమం చేస్తున్న సంఘాన్ని అభినందిస్తున్నానని ముఖ్య సలహాదరు నల్ల విల్సన్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ లో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం అధ్యక్షుడు ఆదిమూల రాముతో కలిసి అయన ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ సంఘం సమిష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు. మన హక్కుల కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు. రాబోవు రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత కులబంధువులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గీడిమెట్ల. రమేష్, అధ్యక్షుడు సుంకే రమణ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు దీప్తి, కోఆర్డినేటర్ మేడి అశోక్ కుమార్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, సోషల్ మీడియా కార్యదర్శి గజానంద్ శేఖర్ బాబు, వై లక్ష్మణ్, పి.రవికాంత్, ఏ. నాగరాజ్, పి నవీన్ కుమార్, ఎస్ సర్వోజ, సాయి భారతి, తదితర క్రియాశీలక, సాధారణ సభ్యులు పాల్గొన్నారు..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
02-02-2024


# గౌడ కులస్తులు ఏకం కావాలి

### ఈనెల 4న జిల్లా గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశం

### భారీ ఎత్తున గౌడ కులస్తులు తరలి రావాలి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లాలోని మండల గ్రామాలలో గల పార్టీలకు అతీతంగా మనమంతా ఏకం కావాలని గౌడ కులస్తులు పిలుపునిచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన వృత్తి, కత్తి మీద సాము లాంటిదని, ఎప్పుడు ఏలాంటి ఆపద వస్తుందో తెలియదని, అలాంటి సమయంలో మనమందరం ఆ సమస్యలను పరిష్కరించుకునే దిశగా పోరాడేందుకు ఐక్యంగా ఉండాలన్నారు. ఈనెల 4న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్లో గల ఎల్లమ్మ కళ్యాణ మండపంలో గౌడ కులస్తుల జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రతి గౌడ బిడ్డ హాజరుకావాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలా అర్జున్ గౌడ్, బొంబోతుల లింగా గౌడ్, పల్లె రమేష్ గౌడ్, రంగోల మురళి గౌడ్, దశ గౌడ్, రవీందర్ గౌడ్, గున్నల రామా గౌడ్, ఉగ్రవాయి నర్స గౌడ్, బండారి సాయిరాం గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, బొంబోతుల కుమార్ గౌడ్, గరిగే నర్సాగౌడ్, చిన్న మల్లారెడ్డి రాజా గౌడ్, సిహెచ్ రామ గౌడ్ గాంధారి, ఈశ్వర్ గౌడ్, ధర్మగోని కిషన్ గౌడ్, సత్యం గౌడ్, బాలా గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్

### అంగీకరించిన ఉభయ తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్,ఫిబ్రవరి1 : కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్‌కు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. హైదరాబాద్‌లో కృష్ణా రివర్ బోర్డు సమావేశం గురువారం జరిగింది. అనంతరం మీడియాతో ఏపీఈఎన్‌సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాఫ్ కేటా యింపు ఉంటుంది. వాటర్ కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం. ప్రాజెక్టుల ఆపరేషనల్ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్ ఐదు టీఎంసీ లు ఏపీకి ముందుగానే ఉన్నా యి. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారా యణరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ, ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలం గాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయి. మా డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశాం. ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదు' అని ఆయన పేర్కొన్నారు. 'నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుంది. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరు గుతుంది. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 హౌలటెట్స్ బోర్డు పరిధిలోకి వెళ్తాయి. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదు ఆపరేషనల్, నీటి విడు దల బోర్డు చూసుకుంటుంది. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయి. నిర్వహణ కోసం స్టాఫ్ కేటాయింపు 40: 45 కావాలని అడుగుతున్నారు' అని మురళీధర్ వివరించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు కేబీఆర్ఎంబీకి అప్పగిస్తూ ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చినట్లు తెలిపారు. పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుందని, ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయని తెలిపారు.

## లోకోస్ యాప్ వివరాలను వేగవంతంగా నమోదు చేయాలి

### అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు : డిఆర్డిఏ-సెర్ప్ ఏపిడి గొట్టే శ్రీనివాస్

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:



యావత్ భారత దేశంలో మహిళా స్వయం సహాయక సంఘాల పనితీరును ఒకే పద్ధతులను అమలు చేయాలని లక్ష్యంతో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ లో సభ్యుల వివరాలను వివోఏలు వేగవంతంగా నమోదు చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి గొట్టే శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని ఇల్లంద, వర్ధన్నపేట గ్రామాల్లో వివోఏలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి లూకోస్ యాప్ లో సభ్యుల వివరాలను నమోదు చేసే విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. ఆలస్యంగా నమోదు చేయుటకు ఏర్పడే సాంకేతిక ఇబ్బందులను స్వయంగా వివోఏలతో మమేకమై పరిశీలించారు. సాంకేతిక నిపుణుల సమన్వయ సహకారంతో కొన్ని సందేహాలను నివృత్తి చేశారు. లోకోస్ యాప్ నమోదులో వివోఏలు అలసత్వం వహించినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఆధార్ డేటా ఎంట్రీలో తలెత్తిన సాంకేతిక ఇబ్బందులను పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పూర్తిస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సులభతరంగా సభ్యుల వివరాలను నమోదు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి, ఏపీఎంలు వీర్ల వేణు, సీసీలు గోలి కొమురయ్య, స్వామి, రమేష్, సిబిఓ ఆడిటర్ సంపత్, వివోఏలు తక్కలపల్లి పద్మ, శోభ, స్రవంతి, రమ్య, రమ, సుజాత, జ్యోతి, ఆకారపు అనిత, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి మొబైల్ అప్పగించిన ఐనవోలు ఎస్ఐ అనిల్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు జాతరలో మొబైల్ పోగొట్టుకున్న జమ్మికుంట గ్రామానికి చెందిన జమిల్ అనే వ్యక్తికీ సిఇఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తన ఫోన్ నీ అయినవోలు ఎస్ఐ అనిల్ కుమార్ గురువారం బాధితుడు జమీల్‌కి అప్పగించారు. దీంతో బాధితుడు జమీల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ... పోలీసులు ప్రజా సేవ చేసేందుకే ఉన్నారని, ప్రజలు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రామ అభివృద్ధి సహకరించిన ప్రజలకూ కృతజ్ఞతలు సర్పంచ్ తిరుపతిరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



జనవరి 31తో గ్రామ సర్పంచ్ల యొక్క పదవి పూర్తయిన సందర్భంగా మండల పరిధిలోని ఆలపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రజా జ్యోతితో తన అనుభవాలను ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు అధికారులకు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు నమ్మి తనను గెలిపించారని వారి ఆశలు,ఆశయాలకు అనుగుణంగా పనిచేసి, రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు తిరుపతిరావు తెలిపారు.గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు,కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో గ్రామ ప్రజలకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందించారనీ తెలిపారు.తమ గ్రామ రైతులతో పాటు ఇతర గ్రామాల రైతుల సాగర్ నీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో వారి సమస్య కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి నీటి విడుదల చేసేందుకు తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. గుడి కంటే బడి విలువైనదని గ్రామంలో విద్యార్థులకు నాణ్యమైన అందించేందుకు తాను నిత్యం పాఠశాలలను పరిశీలన చేస్తూ,నాణ్యమైన మధ్యాహ్న భోజన వసతి కల్పించే విధంగా పనిచేసినట్లు తెలిపారు.గ్రామంలో కావలసిన ప్రతి పనిని తన శక్తి మేరకు గ్రామానికి చేసిననీ, పదవి ఉన్న లేకున్నా నిత్యం ప్రజల పక్షాన ఉంటానని,ఐదేళ్లు పాలనకు సహకరించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారతీయ నాటక కళా సమితి స్వర్ణోత్సవ హేళ...

### 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న కళా సమితి

### అభిప్రాయాలతో ప్రత్యేక సంచిక ప్రచురణ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




కలలకు కాగాంచిన ప్రసిద్ధి ఓరుగల్లు జిల్లా మరి ముఖ్యంగా నాటక రంగానికి నిలువెత్తు స్తంభంలా నిలుస్తుంది. ఓరుగల్లు జిల్లాలోని వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటైన భారతీయ నాటక కళాసమితి 1974లో ఏర్పాటై, కళా సమితి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలకు సిద్ధమైంది. భారతీయ నాటక కళా సమితి 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న వేళ కవులు, కళాకారులు, రచయితలు, ప్రముఖుల అభిప్రాయాలతో ప్రత్యేక సంచికను ప్రచురించబోతున్నట్లు భారతీయ నాటక కళాసమితి వ్యవస్థాపక సభ్యుడు పోశాల సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

కలలకు కాణాచిగా ప్రసిద్ధి గాంచిన ఓరుగల్లు జిల్లా మరీ ముఖ్యంగా నాటక రంగానికి నిలువెత్తు స్తంభంలా నిలుస్తోంది. ఓరుగల్లు జిల్లాలోని వర్ధన్నపేట పట్టణంలో 1974లో ఏర్పాటైన భారతీయ నాటక కళాసమితి నేటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలకు సిద్ధమైంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాపోషకులు కళాభిమానులు కళా సమితిలో అనుబంధ ఉన్న వ్యక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకొని ప్రత్యేక సంచికను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు అభిప్రాయాలను మోడెం కుమారస్వామి (9963802154) వాట్సాప్ చేయాలని కోరారు. మార్చి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే స్వర్ణోత్స వాలకు కళాభిమానులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీం( బంగ్లా) సంతాప సభ

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిసిసి జనరల్ సెక్రటరీ ఆకుల బుచ్చిబాబు, నాగారం కాంగ్రెస్ పార్టీ మండల ధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేటజిల్లా ప్రతినిధి



నాగారం మండలం శాంతినగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీం(బంగ్లా) వారి సంతాప సభకు విచ్చేసిన డీసీసీ జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, షేక్ వలి, సాయి కుమార్ , అక్బర్ పాషా, సలీం, రడ హుస్సేన్, నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగదుడ్ల దశరథ, సైదులు, అంజయ్య, నరేష్, లింగమల్లు, నాగరాజు, మధు, ఉమేష్, సోమేష్, స్వామి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైరా ఏసిపి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు లారీలపై కేసు నమోదు





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

గత కొన్ని రోజులుగా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా నందిగామ రిచ్ నుండి ఖమ్మం పట్టణ కేంద్రంతో పాటు,వైరా,మధిర ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలపై గురువారం వైరా ఏసీపీ రహమాన్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని మూడు లారీలను సీజ్ చేసి లారీ యజమానులతో పాటు,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్టు బోనకల్ ఎస్సై బి సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు, అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజావాక్యం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పత్రికా రంగంలో ప్రజా వాక్యంకి ప్రత్యేక స్థానం ఉందని బోనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.సాయికుమార్ అన్నారు. గురువారం ప్రజావాక్యం తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను స్టాఫ్ రిపోర్టర్ తగరం రమేష్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా వాక్యం పత్రిక ఎప్పటికప్పుడు వార్తలను పాఠకుల ముందుంచుతూ విశేష ప్రజాదరణపొందిందన్నారు.భవిష్యత్తులో వినూత్న రీతిలో వార్త కథనాలను రాసి ప్రజల మన్ననలు పొందాలని అయన ఆకాంక్షించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఎస్ఐ దారెల్లి బాలస్వామి, సహచర జర్నలిస్టులు బోనకల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి,టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ ఎస్ కే బడే,ప్రభ న్యూస్ రిపోర్టర్ షరీఫ్,వాస్తవ నేస్తం రిపోర్టర్ పెంతు సాయిబు, నేటి ఫోకస్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ మాగి ముఖేష్,నిజం రిపోర్టర్ యంగల గౌతం, పోలీస్ సిబ్బంది విద్యుత్ కార్యాలయం సిబ్బంది పుట్ట కిరణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (02-02-24)fFFF_times of varha main (13-2).qxd 2/2/2024 2:29 AM Page 11



# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 : వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బ్జడెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బ్జడెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బ్జడెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు. పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు ఆర్థిక మంత్రి. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయడం లో మోదీ ప్రభుత్వం విజయవంతమైందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించింది. పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతపై మోదీ సర్కార్ దృష్టి పెడుతోందన్నారు. 4 కోట్ల మంది రైతులకు ఫసల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. 78 లక్షల మంది విక్రేతలకు పీఎం స్వానిధి పథకం కింద సహాయం అందించడం జరిగిందన్నారు. జన్ ధన్ ద్వారా నేరుగా రూ.34 లక్షల కోట్ల నగదు బదిలీ అయిందన్నారు నిర్మలా సీతారామన్. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించడం జరుగుతుంది. 300 యూనివర్శిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ సర్కార్ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాల సమస్యలను పరిష్కరించామని, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయి. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది, ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

## మధ్యంతర బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

## లోక్‌సభలో ప్రవేశానికి ముందుమంత్రి వర్గం భేటీ

కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమై మధ్యంతర బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఈ ఏడాది ఏప్రిల్, మే మధ్య పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. బ్జడెట్‌కు ముందు నిర్మలా సీతారామన్ రాష్ట్రపతిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రికి స్వీటు తినిపించారు. అనంతరం అక్కడి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు చేరుకొని కేబినెట్ సమావేశంలో పాల్గొన్నారు. బడ్జెట్ నేపథ్యంలో పత్రులు పార్లమెంట్‌కు చేరుకున్నారు. మధ్యంతర బ్జడెట్ సందర్భంగా ఐఎంసీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ సమీర్ సోమయ్య మాట్లాడుతూ మధ్యంతర బ్జడెట్‌కు కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. దేశంలో యువ జనాభా ఎక్కువగా ఉందని.. వారికి నైపుణ్యం అవసరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ 6.5శాతం అంతకంటే వేగంగా వృద్ధి చెందేందుకు రక్షణ, అంతరిక్షం, వ్యవసాయ రంగాల్లో స్టార్టప్‌లను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ఆఫ్ ఇండియా కేవీ సుబ్రమణియన్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పూర్తి బ్జడెట్‌ను జూన్, జూలైలో తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మధ్యంతర బ్జడెట్‌లో ఎక్కువ కేటాయింపులు ఉండకపోవచ్చన్నారు. ఆర్థిక వ్యవస్థ చాలా మంచి స్థితిలో ఉందని, 7.3 శాతం వేగంతో వృద్ధి చెందుతుందన్నారు.

## మొరార్జీ దేశాయ్ రికార్డు సమం చేసిన సీతరామన్

## వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రతిపాదించిన నిర్మల

లోక్ సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. పార్లమెంట్ లో ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఆరోసారి కావడం విశేషం. 2019 జూలై నుండి ఐదుసార్లు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. దీంతో గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ తరువాత వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన అర్థిక శాఖ మంత్రిగా ఆమె అరుదైన ఘనత సాధించారు. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా 1959-1964 మధ్య ఐదు వార్షిక బ్జడెట్‌లు, ఒక మధ్యంతర బ్జడెట్‌ను సమర్పించారు. ఆయన గరిష్టంగా లోక్‌సభలో పది సార్లు బ్జడెట్ సమర్పించారు. ఇక లోక్‌సభలో మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హాలు ఐదు సార్లు బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందిరా గాంధీ తరువాత పార్లమెంట్ లో బ్జడెట్ ప్రవేశ పెట్టిన రెండో మహిళా నిర్మలా సీతారామన్ కావడం విశేషం. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. 2014-15 నుండి 2018-19 వరకు వరుసగా ఐదు బ్జడెట్‌లను సమర్పించారు. 2019 ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ 2019-20 మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెడతారు. జూన్‌లో ఏర్పడే అవకాశం ఉన్న కొత్త ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించిన తుది బడ్జెట్‌ను జులైలో ప్రవేశపెట్టనుంది.

## బడ్జెట్‌కు ముందు కేంద్రం కీలక ప్రకటన

## మొబైల్ విడిభాగాల దిగుమతి సుంకం తగ్గింపు

మధ్యంతర బడ్జెట్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో ఉపయోగించి భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. మొబైల్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. సిమ్ సాకెట్లు, మెటల్ భాగాలు, సెల్యులార్ మాడ్యూల్స్, ఇతర మెకానికల్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని ఇప్పుడు 5 శాతం తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జీఎస్ఎం యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ గాస్కెట్, సిమ్ సాకెట్, స్క్రూలు, ఇతర ఎ÷-లాస్టిక్, మెటల్ మెటీరియల్‌లపై కూడా దిగుమతి సుంకాన్ని తగ్గించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భారతదేశంలో ఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీలకు మరింత ఊరట కలుగనుండగా.. దిగుమతి సుంకం తగ్గడంతో మొబైల్‌ఫోన్ల ధరలు సైతం తగ్గే అవకాశాలున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (ఉ÷ఖీఎ) నివేదికలో స్మార్ట్‌ఫోన్‌ల తయారీకి ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చని పేర్కొంది. ప్రభుత్వం చర్య మేక్ ఇన్ ఇండియాను ఊతమిస్తుందని చెప్పింది.

## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

## ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తాం

## టూరిజం ప్రోత్సాహానికి వడ్డీలేని రుణాలు

## బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్‌లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి



చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. దేశంలోని మరిన్ని నగరాలకు మెట్రో రైళ్లు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కొత్త రోడ్, రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నామని.. మూడు మేజర్ రైల్వే కారిడార్ల నిర్మాణం జరుగుతుందని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్‌లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు. భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు. జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.

## పన్నుల విధానం యధాతథం

ఉద్యోగుల పన్నుల విధానంలో ఎలాంటి మార్పు లేకుండానే నిర్మలా సీతారమన్ తన మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిపాదించారు. అసలు పన్ను విధానంలోనే ఎలాంటి మార్పులు చేయలేదు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. గత ఏడాది ఉన్న విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దిగుమతి, ఎగుమతి సుంకాల్లోనూ మార్పు లేదు.. ఉద్యోగులు, వ్యాపారులు కట్టే ఆదాయ పన్ను స్లాబుల్లోనూ మార్పు లేదు.. యధాతథంగా కొనసాగనున్నట్లు ప్రకటించారు. గత బడ్జెట్లో ప్రకటించిన విధంగా స్టాండర్డ్ డిడక్షన్ అనేది 50 వేలు నుంచి 75 వేల రూపాయలకు పెంపు 2024 మార్చి నుంచి అమల్లోకి వస్తుందని.. కొత్తగా స్లాబ్ రేట్లను మార్చటం లేదని వెల్లడించారామె. ప్రస్తుతం ఉన్న పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు చేయటం లేదని వెల్లడించారామె. అయినా కూడా ప్రత్యక్ష పన్నులు మూడు రెట్లు పెరిగాయని.. ఇందుకు పన్ను చెల్లింపుదారులకు అభినందలు తెలిపారామె. కార్పొరేట్ ట్యాక్స్ 30 నుంచి 22 శాతానికి తగ్గింపు అనేది గత బ్జడెట్ లో తీసుకున్న నిర్ణయం అని.. అది అమల్లోకి వస్తుందని.. కొత్తగా కార్పొరేట్ ట్యాక్సుల్లో మార్పులు చేయటం లేదని స్పష్టం చేశారామె. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు లేవని ఖరాఖండిగా స్పష్టం చేశారు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్ కావడంతో ఆర్థిక మంత్రి కొత్త ప్రతిపాదనలు చేయకుండా శాఖలవారీ కేటాయింపులకే పరిమితమయ్యారు.

## మధ్యతరగతి ఇళ్ల కోసం హౌజింగ్ స్కీమ్

## రాబోయే ఐదేళ్లలో 2కోట్ల ఇళ్ల నిర్మాణం

## కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

మధ్య తరగతికి కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. అర్హులైన వారికి ఇళ్ల కొనుగోలు, సొంతింటి నిర్మాణం కోసం హౌసింగ్ స్కీమ్ తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంతింటి కలను నిజం చేస్తామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అలాగే, పీఎం ఆవాస్ యోజన కింద రాబోయే ఐదేళ్లలో 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సొంతింటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన 'పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్' కరోనా కాలంలోనూ కొనసాగిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యాన్ని త్వరలో చేరుకోను న్నామని చెప్పారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదేళ్లూ ఈ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మొత్తం 2 కోట్ల ఇళ్లను నిర్మించనున్నట్లు వివరించారు. విద్యుత్ బిల్లుల నుంచి సామాన్య ప్రజలకు విముక్తి కలిగించేలా బ్జడెట్‌లో నూతన పథకాన్ని ఆర్థికమంత్రి ప్రకటించారు. దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు సరికొత్త రూఫ్‌టాప్ సోలారైజేషన్ స్కీమ్‌ను తీసుకురానున్నట్లు తెలిపారు. దీనివల్ల గృహ విని యోగదారులకు ఏటా రూ. 15వేల నుంచి రూ.18 వేల వరకు ఆదా అవు తుందని తెలిపారు. ఈ పథకం గురించి అయోధ్య రామమందిర ప్రారం భోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## బడ్జెట్ రోజు ప్రత్యేక చీరలో నిర్మలాసీతారామన్

## తమిళనాడు చేనేత రామాబ్లూ ధరించిన ఆర్థికమంత్రి

బడ్జెట్ ప్రకటించే రోజు దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రతి ఏడాది ఈ ప్రత్యేకమైన రోజున ఆమె ధరించే చీరలపైనా అందరి దృష్టి ఉంటుంది. గురువారం నిర్మలా సీతారామనర్ బడ్జెట్ ట్యాబ్ పట్టుకొని నీలంరంగు చీరలో కనిపించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీర.. గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీతో మెరిసిపోయింది. ఈ నీలివర్ణాన్ని తమిళనాడులో 'రామా బ్లూ' అని పిలుస్తారు. ఇటీవల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు సంకేతంగా

## వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు

- బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు
- వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లు
- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- ల్గ÷ల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు

భారతదేశ వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. బ్జడెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.



ఆమె ఈ రంగు చీరను ధరించారు. మొత్తంగా అటు బెంగాల్, ఇటు తమిళనాడు సంప్రదాయాలను కలగలిపిన చీరతో ఆమె మరోసారి ప్రత్యేకత చాటుకున్నారు. ఆమె 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు తీసుకున్న దగ్గరి నుంచి ఈ రోజు వరకు చేనేత చీరే ధరిస్తున్నారు. వాటిపై తన ప్రేమను ఓ సందర్భంలో ప్రస్తావించారు కూడా. 'సిల్క్, కాటన్ ఏదైనా కానీ.. ఒడిశా చేనేత చీరలు నాకిష్టమైన వాటిలో ఒకటి. వాటి రంగు, నేత పని, ఆకృతి బాగుంటాయి' అని వెల్లడించారు. 2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు. 2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. 2021లో ఎరుపు-గోధుమ రంగు కలగ లిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు. 2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బ్జడెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.

## ఆదాయపన్ను విధానం యధాతథం

## పన్నుల స్లాబుల్లో కనిపించని మార్పులు

## రూ.7 లక్షల ఆదాయం వరకూ మినహాయింపు

ఆదాయ పన్ను వర్గాలకు నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌లో ఉపశమనం కలిగించే ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు. గత ఏడాది ప్రతిపాదించిన కొత్త పన్ను విధానమే ఈసారి కూడా కొనసాగుతుందని, రూ.7 లక్షల వరకూ ఎలాంటి పన్ను భారం ఉండదని చెప్పారు. ప్రత్యక్ష, పరోక్ష, దిగుమతి సుంకాలకు పాత పన్ను విధానమే కొనసాగుతుందని తెలిపారు. గత పదేళ్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగింది. రిటర్న్ 2.4 రెట్లు పెరిగాయి. పన్ను చెల్లింపుదారుల వాటాను దేశ సంక్షేమం, ప్రజల సంక్షేమానికి తెలివిగా ఖర్చుచేస్తామని వారికి హామీ ఇస్తున్నాను. పన్ను చెల్లింపుదారులు ఇస్తున్న సపోర్ట్‌కు అభినందిస్తున్నాను. ప్రభుత్వం పన్ను రేట్లను హేతుబద్ధం చేసింది. కొత్త పన్నుల పథకం కింద, రూ.7 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను ఉండదు. ఇందుకు ఎలాంటి పొదుపు, పెట్టుబడులతో పని ఉండదు. అంతకు మించి ఆదాయం కలిగిన వారికి శ్లాబుల ప్రకారం పన్ను వర్తిస్తుంది. గత ఏడాది ప్రతిపాదితపాత పన్ను విధనంలో ఆదాయ పరిమితి రూ.2.50,000 గానే ఉంటుంది. పాత పన్ను విధానంలోనూ పన్ను వర్తించే ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్నప్పుడు ఎలాంటి భారం ఉండదు. ప్రస్తుతం ఉన్న దేశవాళి కంపెనీల కార్పొరేట్ టాక్స్ రేటు 30 శాతం నుంచి 22 శాతం తగ్గించాం. నిర్దిష్టమైన కొత్త మ్యాన్యుఫ్యాక్టరింగ్ కంపెనీలకు పన్ను రేటు 15 శాతం చేశాం' అని నిర్మలా సీతారామన్ తెలిపారు.